నవతెలంగాణ

నమ్మిన తెలుగు దినపత్రిక

మెదక్

1

శుక్రవారం | 6 డిసెంబర్ 2024 | www.navatelangana.com

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో



నవతెలంగాణ సదాశివపేట

సదాశివపేట మండల పరిధిలోని చందాపూర్ గ్రామ శివారులో గల వెంకటేశ్వర కాటన్ మిల్లును ఆర్డీవో రవీందర్ రెడ్డి గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్డిఓ రవీందర్ రెడ్డి సీసీఐ అధికారిని ప్రతి కొనుగోలు గురించి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా తేమశాతం తనిఖీ చేయడం జరిగింది. పత్తి రైతుకు అన్యాయం జరగకుండా , రైతుకు ఏ ఇబ్బంది కలగకుండా కొనుగోలు సవ్యంగా జరగాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట తహసిల్దార్ సరస్వతి, సీసీఐ అధికారి వరప్రసాద్ పాల్గొనడం జరిగింది.

మంత్రి దామోదర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోపాజి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కిషన్ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన సందర్భంగా తోపాజి అనంతకిషన్ మంత్రి దామోదర్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అనంత కిషన్ మాట్లాడుతూ మంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆ భగవంతున్ని కోరుకున్నానని తెలిపారు.

మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన పెంపొందించాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఇందిరా క్రాంతి, మహిళా శక్తి పథకం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలు - 2024, ఇందిరా క్రాంతి పథకం , మహిళా శక్తిలో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా క్యాంటీన్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరులు కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ పుట్టినరోజు సందర్భంగా మంత్రికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా శక్తి పథకం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలకు, సమాజ ఆర్థిక ప్రగతికి ప్రధానమైనదన్నారు. ఇందిరా క్రాంతి పథకం, మహిళల ఆర్థిక స్వావలంబనాన్ని పెంచి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు మాత్రమే ఈ క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించబడిందన్నారు. మహిళలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పెంపొందించాలన్నారు. ఈ క్యాంటీన్ మహిళా సంఘాలకు ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహాయపడు తుందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంకా ఈ మహిళ క్యాంటీన్లు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజంలో మహిళా శక్తిని ప్రోత్సహించే దిశగా ఈ తరహా కార్యక్రమాలు విజయవంతం కావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, తద్వారా కుటుంబాల స్థితి మెరుగవుతాయని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే మహిళలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచు కోగలుగుతారన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ కలెక్టరేట్ క్యాంటీన్ ప్రారంభిం చడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. క్యాంటీన్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. వివిధ రంగాల్లో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని మరింత ముందుకు రావాలన్నారు. అనంతరం మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు మొత్తం రూ. 650 కోట్ల విలువైన బ్యాంకు లింకేజ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి దామోదరకు జన్మదిన శుభాకాంక్షలు జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహకు బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అబ్దుల్ బషీర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే కేసులు పెడతారా

కాంగ్రెస్ ప్రభుత్వమేం శాశ్వతం కాదు.

హరీష్ రావు అరెస్టును ఖండించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవ తెలంగాణ-సంగారెడ్డి

ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని, కాంగ్రెస్ ప్రభుత్వమేం శాశ్వతం కాదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు కు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లను కలిసి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. కచర ప్రభుత్వానికి ప్రజా కోర్టులో సంకెళ్లు తప్పవన్నారు. పోలీసుల పనితీరు మార్చుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేతలకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ అయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు తప్పులు చేస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలను అణిచివేసే దోరనితో వ్యవహరిస్తున్నారన్నారు.ఏడాది దుర్మార్గపు పాలనపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అధికారులందరూ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి శాశ్వతం కాదని ఆయన పతనం మొదలైందన్నారు. వెయ్యి మంది రేవంత్ రెడ్డిలు ఒక్కటైనా బిఆర్ఎస్‌ను ఏమి చేయలేరన్నారు. బీఆర్ఎస్‌ను ఎంత అణచివేయాలని చూస్తే అంత తిరుగుబాటు వస్తుందన్నారు. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అంటు హెచ్చరించారు.

దర్జాగా రోడ్డు కబ్జా.. ఆపై అక్రమ కట్టడం

- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- జిల్లా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు పులగుర్ల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమ యజమాన్యం దర్జాగా అధికారుల అండ దండలతో రోడ్డును కబ్జా చేయడమే కాకుండా అక్రమ నిర్మాణం చేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పులగూర్ల లక్ష్మారెడ్డి ఆరోపించారు. గురువారం బొల్లారంలో ఆయన మాట్లాడుతూ... పారిశ్రామిక వాడలోని ఎన్రిచ్ ఏరియాలోని సర్వేనెంబర్ 81, 84 లలో ఎమ్మెస్ ఈబిజ్ పోర్టల్ లిమిటెడ్ పరిశ్రమ యజమాన్యం వారి స్థలం పక్కనే డెడ్ ఎండ్ రోడ్డును కబ్జా చేసి గుట్టు చప్పుడు కాకుండా అక్రమ నిర్మాణాలు చేశారు. గత మూడు సంవత్సరాలుగా పరిశ్రమ యాజమాన్యం మున్సిపాలిటీకి హౌస్ నెంబర్ 15-1/3 పేరిట ఆస్తి పన్ను చెల్లిస్తూ వస్తోందని చెప్పారు. రోడ్డు కబ్జాకు సంబంధించిన సాటిలైట్ చిత్రం కూడా ఉందన్నారు. పరిశ్రమ యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాకు గురవుతున్న పారిశ్రామిక స్థలాలను కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన పరిశ్రమ నిర్వాకంపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్

తరలివచ్చిన అయ్యప్ప స్వాములు



నవతెలంగాణ-పటాన్ చెరు

స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో గురువారం పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు.శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో థాయిలాలు

- అందించకుంటే రిజిస్ట్రేషన్లు సంబంధిత రెవెన్యూ సమస్యలు
- పనులు పూర్తి కావడంలేదంటూ సామాన్య ప్రజల ఆవేదన



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల తహసిల్దార్ కార్యాలయంలో థాయిలాలు అందించకుంటే రిజిస్ట్రేషన్లు కావడం లేదంటూ సామాన్య ప్రజలు వాపోతున్నారు. తహశీల్దార్ కార్యాలయంలొఎఒ పనుల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసిల్దార్ నేరుగా తీసుకోకుండా కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా థాయిలాలు తీసుకున్న తర్వాతే అట్టి దస్తావేజులపై సంతకాలు చేస్తున్నారని. ఇవ్వలేని పక్షాన రిజిస్ట్రేషన్ లలో అవకతవకలు ఉన్నాయంటూ వీటిపై పూర్తి దర్యాప్తు చేసిన తర్వాతే రిజిస్ట్రేషన్లు చేస్తామంటూ సాకులు చూపిస్తూ అట్టి ఫైళ్లను పక్కన పెట్టేస్తున్నారని పలువురు మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏమైనా భూ సమస్యలు ఉన్నప్పటికీ వాటిని కూడా సరి చేసుకోవాలనుకుంటే మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలంటూ మీసేవ నిర్వాహకుల ద్వారా తాయిలాలు ముట్టిన తర్వాతే అట్టి దస్తావేజుల పనులు పూర్తి చేస్తున్నారని పలువురు చెవులు కోరుక్కుంటున్నారు. మరి సామాన్య ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారిపోయిందని సామాన్య ప్రజల పనులు చేసుకోవాలంటే పైరవీకారుల కంప్యూటర్ ఆపరేటర్లు మీసేవ నిర్వాహకులకు థాయిలాలు ఇచ్చినప్పుడే పనులు పూర్తి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ప్రత్యేక నిఘా పెట్టాలి

తహశీల్దార్ కార్యాలయంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీంతోపాటు అన్నారం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు తహసిల్దారుకు ఉండడంతో పంచాయతీ పరిధిలో ఉన్న నూతనంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్ల నిర్వాహకులతో లోపాయికారి ఒప్పందాలు చేసుకొని పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ ఇద్దరు కలిసి అనుమతులు ఇస్తున్నారని గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు. నాయకులు, ప్రజలు గుసగుసలు పెట్టుకుంటున్నారు. అట్టి వెంచర్లకు జిల్లా పంచాయతీ అధికారుల ప్రోత్సాహంతో అనుమతులు ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వెంటనే జిల్లా కలెక్టర్‌తో పాటు పంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వీటిపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- డిసెంబర్ 10న ఛలో హైదరాబాద్ వికలాంగుల మహాధర్నా
- ఎన్‌పీఆర్‌డి రాష్ట ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య



నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో గురువారం ఎన్‌పీఆర్‌డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 10వ తేదిన హైదరాబాద్‌లో వికలాంగుల మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్నా ఎన్నికలకు ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. హామీల అమలులో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్న ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పెన్షన్ పెంపు నిర్ణయం కోసం 44.44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్య, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, వికలాంగుల చట్టాల అమలు వంటి వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అన్ని రంగాల్లో అన్యాయం చేసిందన్నారు.అసెంబ్లీ సమావేశాలలోపు పెన్షన్ పెంపుపై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రకటించిన మద్యం, ఇండస్ట్రీయల్, ఎం ఎస్ ఎంఈ పాలసీల్లో వికాకలాంగులకు రిజర్వేషన్ అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. విద్యా, ఉద్యోగాల్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెన్షన్ పెంపు కోసం డిసెంబర్ 10న జరిగే ఛలో హైదరాబాద్‌లో వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మాణిక్, జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు, జిల్లా ఉపాధ్యక్షులు జయలక్ష్మి, పోచయ్య, లలిత, సహాయ కార్యదర్శి రాంచందర్, జిల్లా నాయకులు కృపవరం, సుధాకర్, ఎల్లమ్మ, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్‌లో పోటీపడనున్న గీతం విద్యార్థులు

- అంతర్జాతీయ వేదికపై ఐదు మోడళ్లతో పోటీకి సిద్ధం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఓ అంతర్జాతీయ వేదికపై తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-బాంబే ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న టెక్ ఫెస్ట్-2024లో తమ ప్రతిభను చాటేందుకు గీతం ఇన్నోవేషన్ సెంటర్‌కు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం తమ అత్యాధునిక ప్రాజెక్టులను ప్రదర్శించడానికి సిద్ధమవుతోంది.భారతీయ విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసి, వాటిని ప్రదర్శించడానికి ఓ వేదికను అందించే లక్ష్యంతో 1998లో ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్ శ్రీకారం చుట్టుకుని, ప్రపంచ వ్యాప్తంగా పాల్గొనేవారిని ఆకర్షిస్తోంది. ఐక్యరాజ్య సమితి అంగాలైన యునెస్కో, యునిసెఫ్ లతో పాటు సెంటర్ ఫర్ ఎన్విరాన్ మెంట్ ఎడ్యుకేషన్ (సీఈఈ) వంటి సంస్థల ప్రోత్సాహంతో, శాస్త్రీయ, సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తోంది.గీతం ఐసీ బృందం ఐదు ఉత్తేజకరమైన కార్యక్రమాలలో పోటీపడి, తమ ప్రాజెక్టుల ద్వారా ఇంజనీరింగ్ నైపుణ్యం, సృజనాత్మకతను ప్రదర్శించనుంది. వేగం, చురుదనం కోసం రూపొందించిన తేలికపాటి కార్బన్ ఫైబర్ డ్రోన్ తో ఎఫ్ పీవీ రేసింగ్‌బీ ఎనిమిది సెన్సర్ ఐఆర్ శ్రేణిని కలిగి ఉన్న తెలివైన రోబోట్‌తో మెష్ మెరైజ్‌బీ నిర్దిష్ట లక్ష్యం-పోటీల కోసం రూపొందించిన బహుముఖ గ్రిప్పర్ రోబోట్‌తో కోజ్ మో క్లెంచ్‌బీ ఏరోమోడిలింగ్ పోటీల కోసం రూపొందించిన నమూనాతో ఫిక్స్ డ్-వింగ్ ఎయిర్ క్రాఫ్ట్‌బీ వెయ్యి కిలోవాట్ మోటారు, త్రీడీ ప్రింటెడ్ 35 మిల్లీమీటర్ల ప్రొపెల్లర్ తో హై-స్పీడ్ వాటర్ నావిగేషన్ బోట్ తో రేసింగ్ వంటి ఐదు ప్రధాన విభాలలో గీతం ఐసీ బృందం పోటీపడుతోంది.ప్రతిష్టాత్మక పోటీలకు సన్నద్ధమవుతున్న ఐసీ బృందాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఐఐటీ బాంబేలో అద్భుతమైన ప్రదర్శన చేయడం మాత్రమే కాకుండా అమూల్యమైన అనుభవాలు, బలమైన విశ్వవ్యాప్త పరిచయాలతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.ఈ ప్రతిష్టాత్మక పోటీలలో గీతం విద్యార్థులు పాల్గొనడం, వాస్తవ ప్రపంచ సవాళ్లను స్వీకరించడానికి విద్యార్థులను సిద్ధం చేస్తూ, సాంకేతికతలో ఆవిష్కరణలు, శ్రేష్ఠతను పెంపొందించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతను చాటిచెబుతోంది.



స్టోన్ క్రషర్లను మా నెత్తిన మోపొద్దు

నల్తూరు గ్రామస్తుల మూకుమ్మడి విజ్ఞప్తి

నల్తూరు సందర్శించిన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు

గ్రామస్తుల అభిప్రాయం పట్టదా?

గ్రామసభల తీర్మానాలు అవసరం లేదా



నవతెలంగాణ జిన్నారం

అసలే తమ గ్రామానికి సమీపంలోనే ఉన్న క్రషర్లతో అలవి కానీ బాధలు పడుతుంటే తాజాగా మా నెత్తిన మరో కొత్త క్రషర్ను మోపద్దంటూ నల్తూరు గ్రామస్తులు అధికారులతో మొరపెట్టుకున్నారు. గడిచిన మూడు రోజుల కిందట జిన్నారం తహసిల్ కార్యాలయం, సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ముందు నల్తూరు గ్రామస్తులు మూకుమ్మడిగా తరలి వెళ్లి మా గ్రామంలో క్రషర్లు ఏర్పాటు చేయవద్దంటూ నిరసన ప్రదర్శనలు ధర్నా కార్యక్రమాలు చేపట్టి అధికార యంత్రాంగానికి విజ్ఞాపన పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే తాజా పరిస్థితిపై గురువారం జిల్లా మైనింగ్ ఏడి మధుసూదన్ రెడ్డి, జిన్నారం తహసిల్దార్ బిక్షపతి, ఆర్ఐ జయ ప్రకాష్, ఎస్సై నాగలక్ష్మిలు రెవెన్యూ మైనింగ్ విభాగాల అధికారులు సదరు ప్రాంతాన్ని సందర్శించారు. గ్రామస్తులు ఈ సందర్భంగా తీవ్ర నిరసనను ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూనే క్రషర్లు వద్దంటూ మొర పెట్టుకున్నారు. ఆల్రెడీ హిటాచి తో పనులు క్లస్టర్ కు సంబంధించిన వర్గాలు చేపట్టాయని గ్రామసభ తీర్మానం గ్రామస్తుల అభిప్రాయం లేకుండా అనుమతులు ఎలా వస్తాయంటూ పలువురు మహిళలు రైతులు రుస రుసలాడారు. ఈ పరిస్థితిని జిల్లా పాలనయంత్రం గాని కూడా వివరించామన్నారు. కాగా పశువులు మేకలు, గొర్రెలు పంట పొలాలు ప్రజారోగ్యం ఇల్లు దెబ్బతినడం లాంటివి ఇప్పటికే క్రషర్లు ఉన్న తమ సమీప గ్రామాల ప్రజల బాధలు కళ్లారా చూస్తున్నామన్నారు. దయచేసి క్రషర్ను మా నెత్తిన మోపొ ద్దంటూ పలువురు దీనంగా అధికారుల ముందు వాపోయారు. కలెక్టర్కు నివేదిస్తాం.. ఇదిలా ఉండగా సదరు ప్రాంతాన్ని సందర్శిన తహసిల్దార్ బిక్షపతి, మైనింగ్ ఏడీ మధుసూదన్ రెడ్డి లు గ్రామస్తుల అభిప్రాయాన్ని తాజా పరిస్థితిని కలెక్టర్‌కు నివేదిస్తామని గ్రామస్తులతో చెప్పారు. గురువారం సందర్శనకు వచ్చిన అధికారులతో నల్తూర్ మాజీ సర్పంచుల్లలు జనార్ధన్, పెంటయ్య, నాయకులు రాజేష్, భీమావు, పలువురు మహిళలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు రైతులు, తమ గోడును వెల్లబోసుకుంటూ ఈ క్రషర్‌ను మా నెత్తిన బలవంతంగా మోపవద్దంటూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.



గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా సీఎం కప్ పోటీలు

క్రీడలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ -పటాన్ చెరు

గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం కప్ 2024 క్రీడా పోటీలపై నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి రాష్ట్ర స్థాయి వరకు అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, కోకో, యోగ తదితర అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. గ్రామీణ, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలపై ఆసక్తి కలిగిన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అండర్ 14, అండర్ 18, సీనియర్ స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో, డిసెంబర్ 10, 11, 12 తేదీలలో మండల మరియు మున్సిపల్ స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడా పోటీలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో లోపాలు లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శుక్రవారం | 6 డిసెంబర్ 2024 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలు



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని నిర్జప్ల గ్రామ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ మేఘమాల అధ్యక్షతన గురువారం ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు సెంటర్ల చిన్నపిల్లలను ఒకే సెంటర్లో పిల్లల తల్లిదండ్రులతో కలిపి సంబరాలు నిర్వహించారు. ప్రీ స్కూలులో వివిధ కార్యక్రమాలతో పాటు పిల్లలకు పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయడం మొదలుపెట్టినప్పటి నుంచి వారికి ఆటలు, పాటలు, అక్షరాలు నేర్పడంతో పై స్థాయి పాఠశాలలకు వెళ్లేందుకు ఇక్కడ పలక, బలపం పట్టి విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జయంతి అంగన్వాడి టీచర్ బాలమని ఆశా వర్కర్ కమలమ్మ గర్భిణీలు, బాలింతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని పల్వట్ల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో శశి ప్రభ ఎంపీఓ ఖాజా నజీరుద్దీన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్‌లో పిల్లలు తగ్గిపోవడం టీచర్లు ఆయాలు సమయపాలన పాటించకపోవడంతో అంగన్వాడి టీచర్ వైఖరిపై అసంతృప్తి వ్యక్తపరిచారు. అంగన్వాడి సెంటర్లను పర్యవేక్షించడానికి సూపర్వైజర్ ఉన్నప్పటికీ సెంట్రల్ అధ్వాన్న స్థితిలో ఉంటున్నాయని, వాటిని క్రమశిక్షణలోనికి నడిపించడానికి సూపర్వైజర్ కృషి చేయవలసి ఉన్నప్పటికీ వారు సెంటర్లకు వస్తున్నారో లేదో తెలియడం లేదని సమావేశాల పేరిట పర్యవేక్షించకపోవడంతో సెంటర్లు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. క్రమశిక్షణ పాటించి సమయపాలన పాటించే విధంగా పనిచేయాలని ఆమె సూచించారు

యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా అశోక్



నవతెలంగాణ-కొండాపూర్

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మండలంలోని గంగారం గ్రామానికి చెందిన చిలకమర్రి అశోక్ ఎన్నికయ్యారు. ఓపెన్ కేటగిరిలో 890ఓట్లతో గెలుపొందారు. అనంతరం చిలకమర్రి అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించినందుకు, అందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ పదవి వచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.

అతిథి మహిళ ఉపాధ్యాయుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వట్‌పల్లి

ఆందోల్ శివారులో కొనసాగుతున్న వట్‌పల్లి మండలానికి సంబంధించిన కేజీవీబీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు మహిళ అభ్యర్థినీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి గోవిందరెడ్డి, ప్రిన్సిపాల్ జి.పరమేశ్వరిలు తెలిపారు. సిఆర్టి హిందీ, సిఆర్టి ఇంగ్లీష్, సిఆర్‌టిపిటిలను భర్తీ చేయనున్నట్లు అర్హులైన మహిళా అభ్యర్థినిలు ఆసక్తి కలిగినవారు ఈ నెల 6, 7. తేదీలలో సంబంధిత కేజీబివి పాఠశాలలో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు. ఎంపిక చేయబడిన అభ్యర్థినిలు 2024-25 విద్యా సంవత్సరము విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.

నేడు సంగారెడ్డిలో టిపిటీఎఫ్ జిల్లా కమిటి సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం సంగారెడ్డిలో జరుగుతుందని టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్‌లు తెలిపారు. సంగారెడ్డి శాంతినగర్‌లో గల టిపిటీఎఫ్ ఉపాధ్యాయ భవన్‌లో ఉదయం 10 గంటల నుంచి జరుగుతుందన్నారు. ఈ జిల్లా కమిటీ సమావేశానికి రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, ఉప కమిటీల కన్వీనర్లు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మెటల్ కుంటలో చెరుకు తోట దగ్ధం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మెటల్ కుంట గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో విద్యుత్తు ప్రమాదం చెరుకుతోట దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది కోతకు వచ్చిన 1 ఎకరం చెరుకు తోట దగ్ధమైంది. విద్యుత్ వైర్ల ప్రమాదం కొంత మేర చెరుకు పంటకు మంటలు అంటుకున్నాయి అధికారులు పరిశీలించి నష్టపోయిన చెరుకు రైతుకు ఆదుకోవాలని రైతు సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద భూమి పూజ



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని స్థానిక సదాశివపేట బస్టాండ్ సమీపంలోని ఆవరణలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద భూమి పూజ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్, పద్మశాలి కుల సంఘం పెద్దలు చిలువరి రవి, అంబటి విశ్వనాథం, అడ్లగట్ట మనోహర్,కోట రవీందర్, మధునాల నరసింహులు, మేకల జనార్ధన్, గొనె శంకర్, కృష్ణ, సిద్ది రాములు,రుమాండ్ల రాజు పాల్గొన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వెంకట్



నవతెలంగాణ-వట్పల్లి

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వెంకట్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు గురువారం మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

ఖేడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గంపాలి సిద్ధారెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఫలితాలు వెలుపడ్డాయి. మనూర్ గ్రామానికి చెందిన గంపాలి సిద్ధారెడ్డి 1511 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎంపీ సురేష్ సెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆశీస్సులతో ముందుకు వెళతానన్నారు.. తన విజయానికి సహకరించిన ప్రతి పెద్దలకు యూత్ కాంగ్రెస్ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..

ధాన్యం అక్రమ రవాణా నివారణకు చెక్‌పోస్టు

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ధాన్యం రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసింది . హుగ్గెల్లిఅంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఇతర రాష్ట్రాల సోయాబీన్, పత్తి, ధాన్యాన్ని రాకుండా తనిఖీలు చేపట్టారు హుగ్గెల్లి సరిహద్దులో మార్కెటింగ్, వ్యవసాయ, పోలీస్ అధికారుల పర్యవేక్షణలో నిరంతరం వాహనాల తనిఖీలు కొనసాగుతున్నాయి.

మాజీ ఉపసర్పంచ్ మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండ లంలోని బల్కంచెల్క తాండ తాజా మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ బుధవారం మధ్య రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారా యణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గురువారం ఉదయం వారి ఇంటికి వెళ్లి తాజా మాజీ ఉపసర్పంచ్ మృతదేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ సంగయ్య, నాయకులు రూప్సింగ్, శంకర్, రాములు, వసంత్, దేవి సింగ్, వారి కుటుంబ సభ్యులు తాండవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి దామోదర్ జన్మదిన వేడుకలు















నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు జోగిపేటలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దామోదర్‌కు కేక్‌ను తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలను అందజేసి, గజమాలను క్రేన్ సహాయంతో వేసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్‌లు ఎస్. సురేందర్ గౌడ్, డాకూరి శంకర్, కె.నాగరాజ, హరికృష్ణ గౌడ్, దుర్గేష్, చందర్, కోఆప్షన్ నెంబర్ అల్లే శ్రీకాంత్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మాణయ్య మాజీ ఎంపిటిసి డి.వెంకటేశం, నాయకులు డాకురి శ్రీనివాస్, చిట్యాల మధు, ఉల్వల సతీష్, చింతకుంట శివ, లక్ష్మణ్, అశోక్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, మాజీ టిఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని మంత్రి స్వగృహంలో గురువారం మంత్రి దామోదర రాజనర్సిం హను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వైద్య శాఖలో తనదైన ముద్రను వేస్తున్నారన్నారు.

నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్య కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కార్యకర్తకు మంత్రి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పాటిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, మండల నాయకులు బసవరాజ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య, తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, నాయకులు బాసిద్, సతీష్ కులకర్ణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవ చేయాలని భగవంతుడిని కోరారు. మంత్రిని శుభాకాంక్షలు తెలిపిన వారిలో బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రయ్య, నర్సింహారాజు, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటయ్య, రవీందర్ రెడ్డి, యువజన నాయకులు బషీర్, ఉమ్మడి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చౌటకూర్

రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర జన్మదిన వేడుకలు. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని సింగూర్ చౌరస్తా మండల కేంద్రంలోని లక్కీ రెస్టారెంట్ వద్ద గురువారం ఘనంగా జరిగాయి. చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్, పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గా రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్,జిల్లా నాయకులు ఉమ్మడి పుల్కల్ మండల్ సీనియర్ నాయకులు రామ్ చంద్రారెడ్డి, కమల్ రెడ్డి, విక్రమ్, గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, రామ గౌడ్, కైసర్, మైనార్టీ సెల్ కార్యదర్శి అబేద్, గోవర్ధన్, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, మనోజ్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని వారి స్వగృహంలో మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-అమీన్ పూర్

పేదల పాలిట పెన్నిధి, ఆపదల్లో స్నేహ హస్తం అందించే మనసున్న మహానుభావుడు, మనకు ఎంతో ఇష్టమైన నాయకుడు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అని కాటా శ్రీనివాస్ గౌడ్, కాటా సుధా రాణిలు కొనియాడారు. దామోదర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటానికి పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, కాటా సుధా రాణి దంపతుల నేతృత్వంలో అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ టీమ్ సభ్యులు సంగారెడ్డి పట్టణంలో మంత్రి నివాసానికి వెళ్లారు. మంత్రిని శాలువాతో సత్కరించి, పూలమాలలతో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్ చెరు, అమీనుపూర్ కాంగ్రెస్ సభ్యులు తెలిపిన జన్మదిన శుభాకాంక్షలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, కౌన్సిలర్లు మల్లేష్, యూసఫ్, శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బి. సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్ రావు, అమీన్ పూర్ లక్ష్మణ్, పెద్ద మల్లేష్, ఎల్లయ్య, కౌన్సిలర్లు మల్లేష్, యూసఫ్, మాజీ వార్డు సభ్యులు ప్రకాష్, రవీందర్, గోపాల్ రెడ్డి మరియు చుక్కా రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రవీణ్, వాణి నగర్ మహేష్ గౌడ్, కృష్ణా యాదవ్, అనిల్ గౌడ్, దీపక్, భిక్షపతి, సాయి కాలని మల్లేష్, రాము, యాదులు, శ్రీకాంత్ మరియు కె.ఎస్.జి సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి జన్మదిన వేడుకల్లో జర్నలిస్టులపై డీఎస్పి ఓవరాక్షన్


- ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను తోసేసిన వైనం
- ప్రెస్ అయితే ఏంటి అంటూ జర్నలిస్టుతో వాగ్వాదం
- మంత్రి ప్రోగ్రాం నుంచి వెనుతిరిగిన జర్నలిస్టులు

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపన చేసేందుకు గురువారం అందోల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వార్త కవరేజ్ కోసం వెళ్ళిన అందోల్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు నాయకులపై సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ ఓవరాక్షన్ చేస్తూ మీడియా జర్నలిస్టులపై కస్సుబుస్సులాడారు. ప్రెస్ ఐడి కార్డులు చూపించాలని కోరడంతో అవి చూపించిన జర్నలిస్టులతో వాగ్వాదానికి దిగారు. స్థానిక పోలీస్ కూడా అదే బాటలో అనుసరించారు. జర్నలిస్టులు అయితే ఏంటని మంత్రి కార్యక్రమ సభ వేదిక ముందు నుంచి పక్కకు వెళ్లాలని హుకుం జారీ చేస్తూ పక్కకు తోసేశారు. డిపిఆర్ఓ కెమెరామెన్‌పై కూడా పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. దీంతో జర్నలిస్టులు పోలీసుల ఓవరాక్షన్‌ను నిరసిస్తూ మంత్రి కార్యక్రమం నుంచి వెనుతిరిగి వెళ్లిపోయారు. పోలీసుల తీరుపై ప్రెస్‌క్లబ్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని పలువురు జర్నలిస్టు సంఘ నాయకులు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల డ్రాప్ అవుట్స్‌ను తగ్గించాలి

- మధ్యాహ్న భోజనం వంటలు వండే వారి బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర పంచాయతీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం



నవతెలంగాణ-గుమ్మడిదల

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల డ్రాపఅవుట్స్‌ను తగ్గించాలని ఏఐటీయూసీ రాష్ట్ర పంచాయతీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం డిమాండ్ చేశారు. గుమ్మడిదల ఎంపీడీవో కార్యాలయం వద్ద చలో హైదరాబాద్ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వెంకట్రాజ్యం మాట్లాడు తూ పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేస్తూ గత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అలాగే డ్వాక్రా గ్రూప్ సంఘాల ద్వారా పాఠశాలల్లో వంటలు వండి విద్యార్థులకు నాణ్యమైన మంచి భోజనాన్ని అందిస్తున్నారన్నారు. వాటి బిల్లులు సమయానికి చెల్లించకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు వెంక ట్రాజ్యం తెలిపారు. వెంటనే సంబంధిత సిబ్బంది బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సమయానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల మెడలు వంచి పంచాయతీ కార్మికుల వేతనాలను పెంచడానికి ఎన్నో సమ్మెలు చేసి రూ.1000 నుంచి రూ.3000 వరకు పెంచే విధంగా జీవో విడుదల చేసినప్పటికీ నేటి ప్రభుత్వాలు ఇప్పటివరకు జీవో అమలు చేయకపోవడంతోనే తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సభ్యులతో కలిసి డిసెం బర్ 22న రాష్ట్ర మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహిం చనున్నామని తెలిపారు. ఈ మహాసభలకు భారీ సంఖ్యలో మధ్యాహ్న భోజన మహిళలు డ్వాక్రా గ్రూప్ సంఘాల సభ్యులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ

నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక జిల్లా కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముందు ఈ మధ్యకాలంలో అమరులైన ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ పన్నెలా వజీర్ బెగ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్‌లకు నివాళులర్పించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ మాట్లాడుతూ దేశంలో త్యాగాలు పోరాటాల చరిత్రలో 100 సంవత్సరాలలో అడుగుపెడుతున్న మహోన్నత చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ముఖ్యంగా కార్మికులు పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనునిత్యం ముందుండి పోరాడుతున్న పార్టీ సీపీఐ అని కొనియాడారు. జిల్లాలో నిరుద్యోగులకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నారాయణ ఖేడ్ లాంటి వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు ఈ జిల్లాలో ఉమ్మడి మెదక్ జిల్లాలో పేదలకు వేలాదిమందికి ఇళ్ల స్థలాలు పంచిన చరిత్ర సీపీఐదేనని ఆయన అన్నారు. ఈ శతవార్షికోత్సవాల సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లాలో పూర్వ వైభవం తీసుకురావడం కోసం ప్రతి గ్రామ మండల స్థాయిలో ప్రజల వద్దకు వెళతుందన్నారు. ఆ దిశగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి ప్రకాష్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలోద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాల్రెడ్డి, ఆనంద్, మహబూబ్ ఖాన్, దత్తు రెడ్డి, రుబినా బేగం, జిల్లా కౌన్సిల్ సభ్యులు అనురాధ, శంకరప్ప, లక్ష్మి, చిరంజీవి, అశోక్, రమేష్ ,సత్యనారాయణ, పూజ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మేషన్ రోడ్డుకు శంకుస్థాపన



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో గురువారం నగరేశ్వర్ మందిర్ గల్లి, కరస్ గుత్తి రోడ్ నుంచి కంగ్టి రోడ్డును కలిపి ఫార్మేషన్(బైపాస్) రోడ్డుకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలోని అన్ని కాలనిలో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే పలు కాలనీలలో తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని పంచగామ కమాన్ వద్ద ఉన్న నీటి ట్యాంకును పరిశీలించారు.. రాబోయే వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్, వివేకానంద, సద్దాం, హన్మ%శీ%డ్లు, రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్, నర్సింలు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

నేలసారం బట్టి ఎరువులు వాడుకోవాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

వ్యవసాయ పంటల్లో దిగుబడి పెంచేందుకు భూమి నేలసారం బట్టి రసాయనిక ఎరువులు వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి అభిలాష్ వర్మ రైతులకు సూచించారు. ముఖ్యంగా గురువారం ప్రపంచ మృతిక నేల దినోత్సవం రైతులకు కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల పరిధిలో న్యాల్ కల్, హద్నూర్ ఆయా రైతు వేదికల్లో రైతులకు పలు సూచనలు వ్యవసాయ అధికారి అభిరాష్ వర్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేల సారం దాని ప్రాముఖ్యత గురించి ఎరువుల వినియోగం నేలలో పోషకాలు ఎంత మోతాదులు వేయాలని విషయాలను తెలియజేశారు. వ్యవసాయ పంటలు సారవంతమైన నేలలు అనుకూల వాతావరణంలో పంట దిగుబడి పెంచుకోవాలన్నారు. పంటలకు కాలుష్యం కాకుండా కాపాడుకోవాలని రైతులకు తెలియజేశారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయిలు, సనిత్ రెడ్డి, అర్చన, సాయికిరణ్ రెడ్డి, నాగేష్, హద్నూర్ రైతులు జైపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, రమేష్, ఉన్నారు ..

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్, నిజాంపేట్ మండలలకు చెందిన మొత్తం 59 చెక్కుల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించే వారన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల ఎమ్మార్వో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర సెట్,మాజిద్, హన్మాండ్లు, కౌన్సిలర్లు,రమేష్ చౌహాన్,వినోద్ పాటిల్,పండరి రెడ్డి, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు..

నేలను సారవంతంగా ఉంచుకోవడానికి సేంద్రియ ఎరువులు వాడాలి

- మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్



నవతెలంగాణ-చేగుంట

రైతులు నేలను సారవంతంగా ఉంచుకోవడానికి సేంద్రియ ఎరువులను వాడి, నేలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ అన్నారు. చేగుంట మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో గురువారం ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. అలాగే మండల పరిధిలో గల క్లస్టర్లలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎం.హరి ప్రసాద్ మాట్లాడుతూ రైతులు నేలను సారవంతంగా ఉంచుకోవడానికి తీసుకోవలసిన మెలకువలు, నేల రకాలు వాటి లక్షణాలు గురించి రైతులకు వివరించారు. నేల సారవంతం పెంచుకోవడానికి సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు విధిగా వాడాలని, రసాయనిక ఎరువులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలని, అధిక రసాయనిక ఎరువులు వాడకూడదని రైతులకు సూచించారు. ఇదే కాకుండా వరి పంట పూర్తి అయిన తర్వాత వరి కొయ్యలను కాల్చకుండా నేలలో కలియ దున్నడం ద్వారా సేంద్రీయ కార్బనాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్ మేకల పరమేష్, ఏఈఓ అశోక్ రెడ్డి, రైతులు నాగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు గౌడ జన హక్కుల పోరాట సమితి సమావేశం



నవతెలంగాణ-కౌడిపల్లి

తెలంగాణ రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశాన్ని శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు కౌడిపల్లిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్ తెలిపారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి జిల్లా గౌడ సంఘం సర్వ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు యెలుకట్టే విజయ్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. సంఘం బలోపేతం తదితర అంశాలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని గౌడ సంఘం మిత్రులు పెద్దలు జిల్లా కమిటీ సభ్యులు అందరూ పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని దుర్గా గౌడ్ కోరారు.

విద్యార్థులకు బెల్లం అంబలి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బెల్లం అంబలి అందిస్తున్నామని. ప్రధానోపాధ్యాయులు గుడ్ల శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలను కూడా కల్పించిందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థులకు బెల్లం అంబలి అందించడం వల్ల పోషకాలు లభించి రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఒకరోజు గుడ్డు, మరొక రోజు బెల్లం అంబలి ఇలా ప్రతిరోజు విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, దశరథంలు ఉన్నారు.

భూమి తల్లిని కాపాడుకుందాం



నవతెలంగాణ-టేక్మాల్

భూమిని కాపాడుకుంటే భావితరాలకు వరంలా ఉంటుందని వ్యవసాయ అధికారి రాంప్రసాద్ తెలిపారు. ప్రపంచ మృత్తిక (నేల)దినోత్సవం సందర్భంగా టేక్మాల్ రైతు వేదికలో గురువారం నేల ఆరోగ్యం, మట్టి పరీక్ష, మట్టిలో సూక్ష్మ జీవుల ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువుల వినియోగం, పచ్చి రొట్ట పంటల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ ప్రవీణ్, ఇంద్రయ్య, మంజుల, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

టేక్మాల్లో ప్రజా పాలనా విజయోత్సవ సంబరాలు



నవతెలంగాణ-టేక్మాల్

ప్రజా పాలన సంబరాలను, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు టేక్మాల్, బొడ్మట్పల్లి, ప్రజా పాలనా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో గడిచిన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కళాకారులూ పాటల రూపంలో పాడుతూ ప్రదర్శించారు. అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు పాటల రూపంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో యెల్ల సిద్ధులు, కారంగుల మాధవి, శివోల్ల కృష్ణ,బిట్ల ఎల్లయ్య,సందుర్ల శేఖర్, కమ్మర్ నరసయ, టెక్మాల్ విజయ లక్ష్మి, తుమ్ ఎల్లం, జింక దేవదాస్, రామారావు బండారు నర్సయ్య పాల్గొన్నారు.

సద్గురు కాజా మొహమ్మద్ షరీఫ్ సాబీర్ చిస్తి 25వ ఆరాధన



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి కుక్కునూరు గ్రామ శివారులో శుక్రవారం సద్గురు పాజిలీ ప్రభు చిస్తీ శిష్యుడు తలారి హనుమేష్ ఆధ్వర్యంలో షరీఫ్ సాబీర్ చిస్తి 25వ ఆరాధన నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తలారి అన్వేష్ గురువారం మాట్లాడారు. సద్గురు కాజా మొహమ్మద్ షరీఫ్ సాబీర్ చిపి నయాభి నిర్జాయి పీఠాధిపతి సద్గురు ఖాజా మహమ్మద్ హకీమ్ షరీఫ్ చిస్తి బీర్జాయిచే 25వ ఆరాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి కతముల్ ఖురాన్, కవాలి ఉంటుందన్నారు. దైవాంశ సంభుదుడైన సద్గురు పాజిలి ప్రభు చిస్తి ఆశీస్సులు పొందాలని తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దన్‌సింగ్ నాయక్



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మూడ్ దన్ సింగ్ నాయక్ ఎన్నికయ్యారు. గురువారం మండల పరిధిలోని కొత్తచెరువు తాండ పంచాయతీలోని మెుండితాండకు చెందిన దన్ సింగ్ నాయక్ రెండోసారి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మండల యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో ముగ్గురు పోటీ చేయగా అందులో ధన్ సింగ్ నాయక్ అత్యధికంగా ఓట్లు రావడంతో పిసిసి వర్గాలు ధన్సింగ్ నాయక్ గెలుపొందినట్లు ధృవపత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా గెలుపొందిన దన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ యూత్ నాయకులు తమకు ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా పత్రిక ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువకులందరు ముందుండాలన్నారు. ఆరు గ్యారంటీలో దాదాపు రాష్ట్రంలో అమలవుతున్నాయని వాటిని ప్రజల్లోకి తీసుకుపోవడంలో ముందుండాలని ఆయన తెలిపారు.

అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు

ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం

తూప్రాన్ మొదటి మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్



నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని అబద్ధాల ప్రభుత్వం పాలిస్తుందని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులతో ఆపలేరని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ యావత్ ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకులు తూప్రాన్ మొదటి మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు ప్రజల అభిమాన నాయకుడు తన్నీరు హరీష్‌రావ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టుచేయడం అప్రజాస్వామికం అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని స్థితిలో ఉందని అలాంటి చేతకాని అబద్ధాల ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజల నాయకుడు తన్నీరు హరీష్‌రావ్‌ను అక్రమ అరెస్టు చేయడంతో తెలంగాణ ప్రజలు భగ్గుమంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరని దీంతో తెలంగాణలోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త నుండి కాంగ్రెస్ ప్రభుత్వంను అంతం చేసేవరకు ఏ కార్యకర్త కూడా నిద్రపోరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బేషరతుగా హరీష్‌రావ్‌కు క్షమాపణచెప్పి విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని సంపద సృష్టించలేని ప్రజా పాలన కొనసాగించేలని అసమర్ధ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను కక్షపూరిత అక్రమ కేసులను పెట్టి నిర్బంధించడాన్ని ప్రజలందరూ ఎండకడతారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ఎగ్గొట్టిన ఏకైక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేకనే హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులను చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి చేష్టల వల్ల ఇంతకు ఇంత అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు. అధికారం ఉంటుంది పోతుంది కానీ అధికారంలో ఉన్నపుడు ప్రజలకు మంచి పరిపాలన చేసి ప్రజల మన్ననలను పొంది మంచి పాలకుడిగా పేరు తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అహర్నిషలు పనిచేసిన తన్నీరు హరీష్‌రావ్‌లాంటి మంచి నాయకుడిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని మంచి నాయకుడు హరీష్‌రావ్‌ను వెంటనే విడుదల చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన హితవుపలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చి ఏఒక్క హామీలను కూడా నెరవేర్చలేదని వెంటనే హరీష్‌రావ్‌ను విడుదల చేయకపోతే స్థంబింపచేస్తామని తూప్రాన్‌లో బంద్ నిర్వహిస్తామని ఇల్టాఇ కార్యక్రమాలతో బీఆర్ఎస్ కార్యకర్తలు రోడ్డుపైకి రాకుండా చూడాల్సిన భాద్యత కాంగ్రెస్ ప్రభుత్వందేనని వెంటనే హరీష్‌రావ్‌ను బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, రాష్ట నాయకుడు బసన్నగారి సత్యనారాయణగౌడ్‌లు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని ఆక్సిజన్ పార్కులు

- కోట్ల రూపాయలతో 349 ఎకరాల్లో ఏర్పాటు
- ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన పార్కులు
- పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభం కానీ పార్కులు
- ఇంకా అసంపూర్తిగానే పనులు
- అహ్లాదాన్ని పంచాల్సిన ఆక్సిజన్ పార్కులు ఆదరణ కరువై పిచ్చిమొక్కలతో
- ప్రారంభం కాక తిరిగి అడవులను తలపిస్తున్న ఆక్సిజన్ పార్కులు





అడవిని తలపిస్తున్న ఆక్సిజన్ పార్కులు

నవతెలంగాణ-మనోహరాబాద్

జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణీకులు, ప్రజలకు అహ్లాదంతో పాటు మంచి ఆక్సిజన్ పంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆక్సిజన్ పార్కుల పనులు పూర్తై సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభాలకు నోచుకోవడంలేదు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన ఆక్సిజన్ పార్కులు ప్రారంభించకపోవడంతో తిరిగి అవి అడవులను తలపిస్తున్నాయి. శుభ్రంగా తయారైన పార్కులు ఆదరణలేక పిచ్చి మొక్కలతో అడవులను తలపించే స్థాయికి చేరుకున్నాయి. కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన ఆక్సిజన్ పార్కులు ఆదరణకరువై కోట్ల రూపాయలు వృధాగా పోయేపరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జంగల్ బచావో. జంగల్ బడావో. నినాదంతో ఆక్సిజన్ పార్కుల ఏర్పాటుతో పాటు అటవీ ప్రాంతాన్ని పెంచేందుకు కార్యచరణ చేపట్టింది. వాతావరణంలో పెరుగుతున్న వాయు కాలుష్యంతో ప్రజలు మంచి ప్రాణవాయువునిచ్చే ఆక్సిజన్‌ను పొందాలనే లక్ష్యంతో మండంలంలోని దండుపల్లి, పర్కిబండ ఫారెస్టు ప్రాంతాల్లో మంచి అహ్లాదకరమైన అర్బన్ ఆక్సిజన్ పార్కుల ఏర్పాటును చేపట్టింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గమైన మనోహరాబాద్ మండలంలోనే రెండు ఆక్సిజన్ పార్కుల ఏర్పాటు చేపట్టి వాటి నిర్మాణం కోసం హెచ్ఎండీఏ శాఖకు అప్పగించారు. దాంతో హెచ్ఎండీఏ శాఖ దండుపల్లిలో 129 హెక్టార్‌లలో, పర్కిబండ ప్రాంతంలో 220 హెక్టార్‌లలో ఆక్సిజన్ పార్కులను ఏర్పాటు చేసింది. అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆక్సిజన్ పార్కులను ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ పార్కులను ఏర్పాటు చేయగా పనులు పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభించకపోవడంతో అవి తిరిగి అడవిని తలపిస్తున్నాయి. దానికి తోడు హెచ్ఎండీఏ అధికారులు వాటి నిర్వాహణ కోసం వాచ్‌మెన్‌లను కానీ, శుభ్రం చేయడానికి స్వీపర్‌లను కానీ నియమించకపోవడంతో అవి నిర్వహణలేక పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయి. అర్బన్ ఆక్సిజన్ పార్కులను ప్రారంభించక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నీరుగారిపోతుంది. జాతీయ రహదారికి పక్కనే ఉండడంతో ప్రజలకు పూర్తి స్థాయిలో అహ్లాదాన్ని పంచేందుకు వీలుకలుగుతుంది. ఆక్సిజన్ పార్కుల ఏర్పాటు కోసం ప్రత్యేకంగా శిల్పులను తీసుకువచ్చి పురాతన కట్టడాలను తలపించే విధంగా అత్యంత సుందరంగా నిర్మాణాలు చేపట్టారు. పార్కులో వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆట వస్తువుల ఏర్పాటు, వివిధ భంగిమల్లో రాతి, కట్టే తుంగలతో కుర్చీలు, బల్లలు లాంటి సుందరమైన ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించే విధంగా తయారుచేశారు. కానీ పార్కులో ఇంకా వాకింగ్ ట్రాక్, కొన్ని ఆట పరికరాలను, పిచ్చి మొక్కలను తొలగించక పోవడంతో పాటు పనులను అసంపూర్తిగానే చేపట్టారు. ఇప్పటి కైనా హెచ్ఎండీఏ అధికారులు, అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి తీసుకువెల్లి పనులను పూర్తి స్థాయిలో పూర్తి చేసి ప్రారంభించడానికి ఏర్పాట్లను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్సిజన్ పార్కులకు వచ్చే ప్రజల నుంచి రుసుము వసూలు చేస్తారు. దాంతో అటు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. కాగా ఆక్సిజన్ పార్కులకు ప్రజలను అనుమతించాలంటూ జిల్లా ఫారెస్టు అధికారి నుంచి ఆదేశాలు జారీ అయినట్టు తెలిసింది. కానీ ఆక్సిజన్ పార్కులను ప్రారంభించకుండా ప్రజలను అనుమతించలేమంటూ అటవీ శాఖ అధికారులు ముందుకు రావడంలేదు ఒక వేళ ప్రజలను అనుమతిస్తే ప్రారంభించకుండా ఎలా అనుమతించారంటూ నాయకుల నుంచి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందనే వెనకాడుతున్నట్టు తెలిసింది. అందుకుగాను అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రారంభాలకు చొరవతీసుకోవాలని కోరుతున్నారు. జాతీయ రహదారికి పక్కనే ఆక్సిజన్ పార్కులు ఉండడంతో ప్రజలు ఆక్సిజన్ పార్కులకు వచ్చే ఆస్కారం ఉంటుంది. దూరప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు, ప్రజలు సేదతీరేందుకు కొంత మంది ఆక్సిజన్ పార్కులు ప్రారంభించకపోయినప్పటికి అక్కడికి బయటే కూర్చుంటున్నారు. ఇక ఆక్సిజన్ పార్కులను ప్రారంభించి ఉంటే ఎంతో ఆహ్లాదంగా ఉండేదని ఆక్సిజన్ పార్కులను ప్రభుత్వం కల్పించుకుని ప్రారంభించాలని దూరప్రాంతాల నుంచి వచ్చే వాహన దారులు ప్రజలు కోరుతున్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-నార్సింగి

మహిళల ఆర్థిక స్వాలంభన లక్ష్యంగా, మహిళలను లక్షాధికారులు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా నార్సింగి మండలలో రాహుల్ రాజ్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శంభాపూర్ గ్రామంలో మహిళా సంఘాల మహిళలు నడుపుతున్న నాటు కోళ్ల పరిశ్రమను పరిశీలించారు. అనంతరం భీం రావు పల్లి లో నడుపుతున్న పాలి హౌస్ పంటను సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి సంఘాలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ శక్తిని చాటాలని, మహిళను ఆర్థికంగా శక్తి వంతులుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్‌తో పాటు, ప్రజా ప్రభుత్వంలో భాగంగా ఆరు గ్యారెంటీ లు సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. మహిళలను ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు రుణాలు ఇస్తే మహిళలు సక్రమంగా వినియోగించి ఆ డబ్బును డబ్బు సంపాదనలో పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ షేక్ కరీం, ఎంపీడీవో ఆనంద్, అడిషనల్ డీఆర్డీఓ సరస్వతి, డీపీఎం ప్రకాష్, ఐకేపీ ఏపీఎం అశోక్, సీసీ లు శంకర్, సుల్తానా, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం

- తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డిఓ రమాదేవి



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

గురుకుల పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం సమర్ధవంతంగా భోజనం అమలు పరచడం జరుగుతుందని మెదక్ ఆర్డిఓ రమాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల, బాలుర గురుకుల పాఠశాలలో స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు, కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. నాణ్యతలేని వస్తువులు వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ధరణిలో రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సిబ్బంది సకాలంలో కార్యాలయ సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సింధూ రేణుక, ఉప తహశీల్దార్ నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీజన, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి చర్లపల్లి గ్రామపంచాయతీ పరిధి చర్లపల్లి తాండ పరిసరాల్లో గత మూడు రోజుల నుంచి శ్రీ జగదాంబ మాత, సంతు సేవాలాల్ మహా రాజ్ విగ్రహ మహోత్సవ కార్యక్రమాన్ని తండావాసులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం శ్రీ జగదాంబ మాత, సంతు సేవాలాల్ మహారాజు పరివార ప్రతిష్ట బలి, పూర్ణహుతి పురోహితులు హరిప్రసాద్ శర్మ గిరీశ్వర శర్మ, తాండవాసుల గురువు దున్ను మహారాజు తాండవాసులతో కలిసి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితుల మధ్య భాజభజంత్రాల్లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగదాంబ ఆశీస్సులు సేవాలాల్ ఆశీస్సులు తాండవాసులపై ఉండాలని ఇంటిల్లి పాదులు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్ధిస్తున్నాన న్నారు. అంతకు ముందు చర్లపల్లి తండావాసులు తాజా మా జీ సర్పంచి అశోక్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని శాలువులతో సన్మానించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు

సేంద్రియ ఎరువులను వాడి నేలల ఆరోగ్యాన్ని కాపాడాలి

- వ్యవసాయ అధికారి ఝాన్సీ



నవతెలంగాణ-వెల్దుర్తి

సేంద్రీయ ఎరువులను వాడి నేలల ఆరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ అధికారిని ఝాన్సీ అన్నారు ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా గురువారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని వ్యవసాయ అధికారులు ఝాన్సీ, రామ్ శివరాం రైతు వేదికలలో రైతులకు నేల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేల ఆరోగ్యానికి సహకరించే విధంగా జీవన ఎరువులు పంట మార్పిడి పద్ధతులు సేంద్రియ వ్యవసాయం ఆధునిక పద్ధతులను ఆచరిస్తూ రైతులు నేలల ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతమైన పంటలను పండించాలని వారు సూచించారు. వెల్దుర్తి మండల పరిధిలోని మంగళపర్తి, కుకునూరు, హస్తాల పూర్, బండ పోసాని పల్లి, మాసాయిపేట మండల పరిధి చెట్ల తిమ్మయ్యపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు నేలల ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతమైన పంటలు పండించాలని తెలియజేశారు. మండల కేంద్రంకు చెందిన రాములు అనే రైతు పొలాన్ని సందర్శించి వరి కొయ్యలను తగలబెట్టకుండా పొలాన్ని దున్ని ఎస్ ఎస్ పి వాడి కొయ్యల్ని కుల్లపెట్టి పొలాన్ని సారవంతంగా తయారు చేసుకోవాలని సూచించారు. అలాగే మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి అనే రైతు పొలాన్ని సందర్శించి వరి కొయ్యలను తగలబెట్టకుండా పొలాన్ని దున్ని ఎస్ఎస్పి వాడి కొయ్యల్ని కుల్లపెట్టి పోషకాల్ని తయారు చేసుకోవాలని సూచించడం జరిగింది అన్నారు. రైతు పొలాల్లో క్షేత్రస్థాయిని పరిశీలించి మట్టిని సేకరించి ఎంత మేర పోషకాలు కలిగి ఉన్నాయో నిర్ధారణ చేసి పంటకు ఎన్ని పోషకాలు కావలెను నిర్ధారణ చేసి తెలియజేయడం జరిగింది. ఈఏఈఓ లు మజీద్ అలీ, వందన, గౌతమి, రేవతి, రజిత, మాసాయిపేట మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూస్వామి, శ్రీనివాస్, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆకురాల్చే అడవులు ఎక్కువ

- అడవికి నిప్పు తగలకుండా కాపాడుకుందాం
- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్



నవతెలంగాణ-చేగుంట

మెదక్ జిల్లాలో ఎక్కువ శాతం ఆకురాల్చే అడవులు ఉన్నాయని, అడవులు నిప్పు బారిన పడకుండా కాపాడుకోవాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్ అన్నారు. చేగుంట మండలం పోలపల్లి గ్రామ శివారులో ఉన్న వడియారం ఫారెస్ట్ ప్లాంటేషన్‌లో గురువారం చేగుంట దీప్తి విద్యాలయం విద్యార్థులకు ఫారెస్ట్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అరేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్ మాట్లాడుతూ ఆటవి ప్రాంతం అగ్నిమంటలకు గురైతే చిన్న చిన్న జీవరాశులకు ప్రాణాంతకంగా మారుతుంన్నారు. అటవీ ప్రాంతం అగ్ని ప్రమాదంకు గురికాకుండా కాపాడుకోవాలి, అడవులు ఎక్కువగా ఆకురాల్చే అడవులు ఉన్నాయన్నారు. అడవులలో చెట్లు ఆకులు రాలిన తర్వాత అవి ఎండిపోవడంతో కొందరు వ్యక్తులు ఆకులపై అగ్గి వేస్తున్నారని, అలా చేయడం వల్ల అటవీ ప్రాంతం అంతా మంటలకు గురవుతుందన్నారు. అభయారణ్యంలో అనేక జీవరాసులు చనిపోతున్నాయన్నారు. కాబట్టి అడవులను మనమందరం రక్షించుకోవాలని పాఠశాల విద్యార్థులకు అడవులపైన అవగాహన కల్పిస్తూ అడవుల వల్ల ఉపయోగాలు అడవులు వలన వర్షాలు, వాటి ప్రభావం నీటి లభ్యత, గురించి వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ చూసుకోవాలని, అడవుల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరం బాధ్యతాయుతంగా అడవులను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ డిఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ ఎఫ్ ఎస్ ఓ, బీట్ ఆఫీసర్లు రవికుమార్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం





నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం తునికిలో ప్రపంచ నేల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎస్ డి. నల్కర్ నేల ఆరోగ్యం కోసం రసాయన ఎరువులను వాడకాన్ని తగ్గించి సేంద్రియ సాగు, పకృతి సాగు చేయాలని చెప్పడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి, గోవింద్ మాట్లాడుతూ ప్రపంచ నేల దినోత్సవం రసాయన ఎరువులు విచ్చలవిడిగా వాడకం వల్ల భూసారం దెబ్బ తింటుందని తెలిపారు. దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని చూపుతుంది అన్నారు.కోట్లాది సూక్ష్మజీవులు నేల ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. సేంద్రియ జీవన ఎరువులు పచ్చి రొట్టె ఎరువులు వినియోగించుకోవాలని చెప్పారు.భూసార పరీక్షలు ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. అనంతరం రైతులకు భూసార ఆరోగ్య పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్తలు, ప్రోగ్రామ్ అసిస్టెంట్, కోరమండల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

ప్రపంచ నేల దినోత్సవం (సాయిల్ హెల్త్ డే)ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మాట్లాడుతూ నేలలను పరిరక్షించుకొని పరిపుష్టి నేలలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వాడకం, వానపాముల ఎరువు వాడకం ద్వారా నేల ఆరోగ్యాన్ని రక్షిస్తూ మంచి పంట దిగుబడులని సాధించవచ్చని చెప్పారు. అలాగే వరి పొలంలో వరి కొయ్యలను కాల్చగూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల విశ్లేషణపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ, సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పెద్ద తాండాలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు నేల సంరక్షణ పద్ధతులు, నేల ఆరోగ్యం కాపాడుకునే విధానాలు, మట్టి నమూనా సేకరణ, వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ నారాయణ మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి ఎరువుల వాడకం వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం పెరుగుతుందన్నారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు, కలుపు మందుల వాడకం వల్ల పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాముల సంతతి తగ్గుతుందన్నారు. ఒక క్రమ పద్ధతిలో పంటల సాగు చేయక పోవడం, భూమిని ఎక్కువగా దున్నడం, పంటల మార్పిడి చేయక పోవడం, సమగ్ర ఎరువుల యాజమాన్యం చేపట్టకుండా కేవలం రసాయన ఎరువుల పైనే అధికంగా ఆధారపడటం, పంట వ్యర్థాలను కాల్చడం వంటి చర్యల వల్ల పంటకు మేలు చేసే సేంద్రియ కర్బన పదార్థం దెబ్బతింటుందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా నార్సింగి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసి, మండలం వ్యాప్తంగా 402 మట్టి సేకరించినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కలెక్టర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ బొజ్జా మట్టి నమూనాల పరీక్ష ఫలితాల పత్రాలను, తుది విశ్లేషణ పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తీర్ణ అధికారిణిలు విజృంభణ, దివ్య సెహగల్ సంస్థ ప్రతినిధులు గౌతం, మణిదీప్, భాషా నాయక్ రైతులు పాల్గొన్నారు

పర్స మధు కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన పర్స మధు కుటుంబానికి బీఎస్పీ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ నాయకులు పర్స మధు కుటుంబ సభ్యులు తల్లి యాదమ్మ, భార్య మంజుల, కూతుర్లు వర్షిత, అమ్ము లను పరామర్శించారు. బహుజన సమాజ్ పార్టీ తూప్రాన్ మండల కమిటీ నాయకులు ఆర్థిక సహాయంతో పాటు బియ్యం వంట సామాగ్రి నీ అందించారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ మాదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి కొమ్ము చంద్రం, తూప్రాన్ మండల అధ్యక్షుడు బొల్లెం శ్రీనివాస్,గజ్వేల్ ఈ సి సభ్యులు డి.కుమార్, నాగులపల్లి సోషల్ మీడియా కన్వీనర్ పుట్టా నరేష్,తూప్రాన్ టౌన్ అధ్యక్షులు సాయికుమార్, అల్లాపూర్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

తెలంగాణ విద్యాశాఖలో గత 18 ఏండ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 19,300 మంది పని చేస్తున్నారని వారి కుటుంబాలకు చేయూతనివ్వాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులైన జిల్లా స్థాయి, మండల స్థాయిలో పనిచేసే అన్ని విభాగాల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేసే పని మీదనే ఆధారపడి నడుస్తుందన్నారు. వీరికి సరైన వేతనం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదన్నారు. గతంలో అనేక హామీలు ఇచ్చి నెరవేర్చని సందర్భాలు ఉన్నయన్నారు. సీఎం విద్యాశాఖను తన దగ్గర ఉన్న సందర్భంలో వారి కుటుంబాలకి న్యాయం చేసి న్యాయమైన డిమాండ్‌లు పేస్కేల్ ఇవ్వాలన్నారు. మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయడం, హెల్త్ కార్డు, ప్రమాద భీమా వంటి అనేక సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో న్యాయమైన పోరాటానికి నిరవధిక సమ్మె పిలుపుకు ధర్మసమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ పక్షాన పూర్తి సంఘీభావాన్ని తెలియజేస్తున్నామని అన్నారు.

యూత్, యువజన కాంగ్రెస్ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-గజ్వేల్

యువజన కాంగ్రెస్ ప్రజాస్వామ్య బద్ధంగా జరిగినటువంటి అంతర్గత ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి బలపరిచిన యువజన కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం జరిగిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. గురువారం గజ్వేల్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తుంకుంట అంక్షారెడ్డి, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పొన్నాల రాజశేఖర్ రెడ్డి, ఎన్నికైనట్లు చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులుగా సర్వర్ పాషా (అజర్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా డప్పు గణేష్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. గజ్వేల్ నుంచి ఎర్ర రాజశేఖర్ రెడ్డి, వర్గల్ పంజాల సాయి గౌడ్, మర్కుక్ శ్యామ్ గౌడ్, ములుగు జగదీశ్వర్ రెడ్డి, జగదేపూర్ క్రాంతి, కొండపాక బాబు, తూప్రాన్ శశి భూషణ్ రెడ్డి, మనోహరాబాద్ నవీన్ ఎన్నుకున్నారని పేర్కొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన హరి కృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహాని కలసి శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ తెలిపారు. దామోదర్ రాజ నర్సింహా జన్మదిన సందర్భంగా వారి నివాసంలో కలిసి, శుభాకాంక్షలు తెలిపారు

వివాహానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట



లైన్స్ క్లబ్ఆధ్వర్యంలో నిరుపేదలైన కేసీఆర్ నగర్ నివాసి రుచిత వివాహం కోసం 50 కిలోల రైస్ అందించినట్లు లయన్స్ క్లబ్ చైర్మెన్ లగిశెట్టి నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ మహేష్, ఇప్పకాయల శ్రీహరి, అరగొండ మల్లేశం, గడ్డమీద యాదగిరి పాల్గొన్నారు..

ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను గురువారం సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి, పాఠశాల ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ చంద్రభాను ఖాదిర్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి ఉద్యోగ పదోన్నతి కోరేవారికి గృహిణిలకు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం అని ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. ఈనెల 11 వరకు తుది గడువు ఉన్నందున అందరూ గడువు లోపల అడ్మిషన్లు పొందాలని కోరారు. 14 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓపెన్ స్కూల్ పదో తరగతికి అర్హులని తెలిపారు. వివరాలకు 7893597519, 9948250886 నెంబర్లను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, సంపత్ కుమార్, చంద్రారెడ్డి శ్రీనివాసరెడ్డి, కవిత తిరుమలేష్, నస్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై పై విచారణకు ఆదేశం

- జాతీయ జంతు సంరక్షణ బోర్డు
- సామాజిక కార్యకర్త జ్ఞాన సాగర్

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో ఫిబ్రవరిలో గర్భంతో ఉన్న పెంపుడు పిల్లిని పొడిచి చంపారని, గతంలో కూడా ఎన్నో ఎత్తుకెళ్లి మానసిక వేదనకు గురిచేశారని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టడానికి వెళ్తే, కేసు తీసుకోక, తిరిగి కేసు పెట్టడానికి ప్రయత్నించాడని, ఈ విషయం జాతీయ జంతు సంరక్షణ బోర్డుకి ఫిర్యాదు చేయగా ఎస్సై పై విచారణకు జాతీయ జంతు సంరక్షణ బోర్డు ఆదేశించినట్లు సామాజిక కార్యకర్త జ్ఞాన సాగర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పిల్లలను చంపుతున్నారని కొందరు అనుమానితులపై పోలీసులకు ఫిర్యాదులను ఇస్తే, కనీసం మానవత్వం లేకుండా వ్యవహరించారని, పెంపుడు జంతువుల దొంగతనాలు, హత్యలు విపరీతంగా జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, తిరిగి ఫిర్యాదుల గురించి అడిగితే మొదటి టౌన్ ఎస్సై నర్సింగ రావు బాదితుడిపైనే తప్పుడు కేసు పెట్టాలని భావిస్తూ, ఎలాంటి చర్యలు తీసుకోమని బెదిరింపుతో మాట్లాడాడన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను ఉల్లంఘించి, దురుద్దేశ్య పూర్వకంగా వ్యవహరించారని జాతీయ జంతు సంరక్షణ బోర్డుకి ఫిర్యాదులో పేర్కొన్నామని తెలిపారు. జంతు సంరక్షణ ముఖ్య అధికారికి, సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కి బుధవారం ఆదేశాలు జారీచేసిందని, అయినా చర్యలు తీసుకోకుంటే త్వరలో మరిన్ని న్యాయ వేదికలను ఆశ్రయిస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచినా వారికి సన్మానం


నవతెలంగాణ-సిద్దిపేట



యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచినా నాయకులను ఘనంగా సన్మానం చేసినట్లు కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాంగ్రెస్‌లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, మైనారిటీ నాయకులు కాలీముద్దీన్, మహిళా జిల్లా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కౌన్సిలర్ రియాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మంద పాండు, చెంది శ్రీనివాస్, అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి, రషద్, వనజ, రజనిపాల్గొన్నారు.


యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా భాగన్న కరుణాకర్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



నారాయణరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా భాగన్న కరుణాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. యువత అన్ని రంగాల్లో ముందు ఉండేందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనకు సహకరించిన జిల్లా మంత్రి కొండ సురేఖ కు ,పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణకు కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మెప్మా మహిళలకు రూ.కోటి అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపా లిటీ పరిధిలోని మెప్మా మహిళలకు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగం గా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో గురువా రం రూ.కోటి ను స్వీట్ వండర్స్‌కు మహిళా శక్తి ద్వారా బ్యాంకు లింకేజీ చెక్కులను మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ సరిత అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, వార్డు ఆఫీసర్లు, మెప్మా గ్రూపు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పరిశీలన

- డీసీసీ అధ్యక్షులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలోని బీడీ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను గురువారం జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి ప్లానింగ్ బాగున్నప్పటికీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి, మంచాల చిరంజీవులు, కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి దాసరి శ్రీకాంత్, నాయకులు ముస్త్యాల యాదగిరి, కర్క సంతోష్ రెడ్డి, బందీగ రాకేష్, చెట్కూరి కమలాకర్, కాత శ్రీనివాస్, తాటికొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.

నేరాలపై అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం

- నామ్ కే వాస్తే పాఠశాలల్లో మాత్రమే విద్యార్థులకు అవగాహన
- నేరాలు జరిగేది గ్రామాల్లో.. గ్రామీణ స్థాయిలో అవగాహన కరువు
- వచ్చామా పోయామా అన్నట్టుంది షీ టీం ప్రవర్తన



నవతెలంగాణ-మద్దూరు

సైబర్ నేరాలు దొంగతనాలు సీసీ కెమెరాలు మహిళల రక్షణపై నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన పోలీసులు, షీ టీం బృందం గ్రామాల్లో అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. దీంతో గ్రామాల్లో దొంగలు విచ్చలవిడిగా దొంగతనాలు చేసుకుంటూ రెచ్చిపోతున్నారు. ఒకచోట అన్న చెందాగా పోలీసుల తీరు మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లో 20 గ్రామాలు ఉండగా గ్రామాల్లో పోలీసులు గతంలో పోలీస్ కళాజాత కళాకారులతో సైబర్ నేరాల పట్ల దొంగతనాల పట్ల మహిళల రక్షణ పట్ల మూఢనమ్మకాలపై ఉన్న చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేవారు. కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసులు, షీ టీం బృందం, ప్రభుత్వ పాఠశాలల్లో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాల పట్ల, విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, డ్రగ్స్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాలపై అవగాహనలు కల్పిస్తున్నారు. కానీ గ్రామాల్లో, నేరాలు జరిగే ప్రాంతాల్లో పోలీసులు, షీ టీం బృందం, కళాజాత బృందం, ప్రజలకు సైబర్ నేరాల పట్ల, మూఢనమ్మకాల పట్ల, అవగాహనలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండలాల ప్రజలు భావిస్తున్నారు. ఈవిటీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100, నేరాల నుంచి ఎలా రక్షణ పొందాలి అంశాలపై పాఠశాలల్లో పోలీసులు, షీ టీం బృందం, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య అభ్యసించి గ్రామాల్లో వృధాగా తిరుగుతున్న యువతకు, సైబర్ నేరాల పట్ల, మహిళల రక్షణ , సీసీ కెమెరాలు, రాష్ డ్రైవింగ్, డ్రగ్స్,గంజాయి, తదితర అంశాలపై గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి గ్రామాల్లో సైబర్ నేరాలపై మహిళల రక్షణ పై దొంగతనాలపై సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

-సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

సైబర్ నేరాలపై మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మద్దూరు పోలీసులు, హుస్నాబాద్ షీ-టీం బృందం, విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేర్యాల సీఐ శ్రీను, ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నేరాల నియంత్రణపై, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల రక్షణ పై, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్ మహబూబ్, ప్రొబేషనరీ ఎస్సై సౌజన్య, హుస్నాబాద్ షీ టీం బృందం, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు పథకంతో ఎంతో మేలు

- మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ఉచిత బస్సు పథకం పేద మహిళలకు ఎంతో మేలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట బస్సు డిపోలో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో నవంబర్ వరకు మొత్తం 3.65 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసి, రూ 132.66 కోట్ల వారి ఆదాయం ఆదా చేసుకోన్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగి 1.60 లక్షలకు చేరిందని, గతంలో ఈ సంఖ్య కేవలం ఒక లక్ష లోపే ఉండేదన్నారు. జిల్లాలోని సిద్దిపేట డిపోకు9, దుబ్బాక 7, హుస్నాబాద్ 7, గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ 13 కొత్త బస్సులు వచ్చినట్లు తెలిపారు. విద్యార్థుల కోసం అదనంగా 4 బడి బస్సులు పెంచడంతో పాటు, మొత్తం బస్సుల సంఖ్య 13 కు పెంచడం జరిగిందన్నారు. గమ్యం యాప్‌ను ప్రవేశ పెట్టి ప్రయాణీకుల వెయిటింగ్ సమయాన్ని తగ్గేలా చేయడం జరిగిందన్నారు. ఈ మహాలక్ష్మి పథకం ఫలితంగా గతంలో నష్టాల్లో ఉన్న సంస్థ నష్టాలను పూర్తిగా అధిగమించి లాభాల్లోకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎస్.మహేశ్వరి, అసిస్టెంట్ ఇంజనీరు రంజిత్ కుమార్, దుబాక ఇంచార్జ్ కనకలక్ష్మి, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కాదు..రాక్షస పాలన

- హరీశ్ రావు అరెస్టు అక్రమం
- బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజా పాలన పేరు చెబుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్నారని, అక్రమ అరెస్టుల ద్వారా ఏమీ సాధించలేరని బీఆర్ఎస్ నాయకులు రాజనర్సు, కొండం సంపత్ రెడ్డి, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, సాయిరాం, కాముని శ్రీనివాస్‌లు అన్నారు. హరీశ్‌రావు అక్రమ అరెస్టుకు నిరసనగా సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. హరీశ్ రావును అదుపులోకి తీసుకోవడం పట్ల బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్ట్ అయిన ఎమ్మెల్యేలను పలకరించడానికి ఇంటికి వెళితే హరీశ్‌రావుని అక్రమంగా అరెస్ట్ చేశారనీ, ఫోన్ టాపింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే పై ఉల్టా కేసు పెట్టడం దారుణం అన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కడమే కాంగ్రెస్ ఎజెండా అని, రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా స్వామ్యమా, ప్రజా దౌర్జన్యమా అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో రాష్ట్రంలోని శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారనీ, ఎవరో చిల్లర వ్యక్తులతో కేసులు పెట్టించడం, ఎఫ్ఐఆర్ చేయడం సరికాదు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు భూపేష్, మోయిజ్, అడ్డగట్ల శేఖర్, సుందర్, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వంగ తిరుమల్ రడ్డి, మల్లికార్జున్, ప్రభాకర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడంతో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించినట్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్న నేపథ్యంలో రైతు సంక్షేమాని దృష్టిలో పెట్టుకొని రైతు రుణమాఫీ చేసి సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించినట్లు అన్నారు.గజ్వేల్ నియోజకవర్గంలో రైతులకు కావలసిన అన్ని సంక్షేమ పథకాలను, సబ్సిడీ విత్తనాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులకు అందుబాటులో ఉండి మార్కెట్ కమిటీ పాలకవర్గం సేవలందిస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తి, వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందిస్తున్న ఘనత కాంగ్రెస్‌కి దక్కుతుందన్నారు. పత్తి పండించిన రైతులకు ఎలాంటి నష్టం రాకుండా సీసీఐని ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకొచ్చి గజ్వేల్‌లో అభివృద్ధి చేపడతామన్నారు. గజ్వేల్ మార్కెట్ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించి స్వయం ఉపాధి కల్పిస్తామని అన్నారు. నర్సారెడ్డి కృషితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుపై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కావాల్సిన నిధులను మంజూరు కృషి చేస్తామన్నారు. గజ్వేల్‌లో బస్టాండ్ లేకుండా కేసీఆర్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి సహకారం చేయకుండా విమర్శలు చేస్తున్నారని చెప్పారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి గజ్వేల్‌కి కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు.

భాషా దినోత్సవం సందర్భంగా ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-గజ్వేల్



డిసెంబర్ 11 భారతీయ భాషా దినోత్సవం పురస్కరించుకొని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు భారతీయ భాషా సంస్థ మైసూరు వారి సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ తెలుగు విభాగం వారు " మాతృభాష తెలుగు ప్రాధాన్యత " అనే అంశంపై విద్యార్థులకు గురువారం ఉపన్యాస పోటీలు నిర్వహించి నట్లు కార్యనిర్వహణ అధికారి డాక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు. మాతృభాషలో విద్యాబోధన జరిగినప్పుడు అధికారిక కార్యక్రమాలు కోసం మాతృభాషను ఉపయోగించి నప్పుడే తెలుగు భాష పరిరక్షించబడుతుందన్నారు. భారతీ య భాషలను సంరక్షించడానికి భారతీయ భాషా సంస్థ ఎంత గానో కృషి చేస్తుందని, ఈ సందర్భంగా ఉపన్యాస పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి నగదు బహుమతి కూడా అందజేస్తుందని తెలిపారు. ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు కే స్వాతి, కె నవీన్, కే తరుణ్ లకు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ ఎస్ గణపతి రావు చేతుల మీదుగా పుస్తకాలు బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యాన్ని రైతులు కాపాడుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



రైతులు విచక్షణ రహితంగా రసాయన ఎరువులను, పురుగు మందులను వాడటం వల్ల నేలలు జీవ రహితంగా మారుతాయని మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని మూడు రైతు వేదికల్లో ప్రపంచ మృత్తిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విచక్షణట రహితంగా రసాయన ఎరువులను పురుగు మందులను వాడటం వల్ల నెలలు జీవ రహితంగా మారుతున్నాయన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు వేసుకోవాలని, దీనివల్ల నేల భౌతిక స్థితి (నేల ఆకృతి) మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది, జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. నేలలో క్లిష్ట (లభ్యం కాని) రూపంలో ఉన్న అనేక పోషకాలను లభ్య రూపంలోకి మారుస్తాయని, (మినిరలైజేషన్) భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయ ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి, రజినీకాంత్, విష్ణు వర్ధన్, మీనాక్షి రైతులు, తదితరులున్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూటర్న్ ప్రభుత్వం

- జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ కుమార్



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూటర్న్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌సీ సంతోష్ అన్నారు. గురువారం గజ్వేల్ స్థానికు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై తీవ్ర విమర్శలు చేసారు. ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్, యూటర్న్ ద్వంద వైఖరి, మోసపూరితమైన హామీలు నిస్సందేహమైన అబద్దాలతో ప్రజలను తెలంగాణను తప్పు త్రోవ పట్టించాం న్నారు. మహాత్మ జ్యోతిబా పూలె ప్రజా భవన్ పేరు పెట్టి ఓకే ఒక్కరోజు ప్రజా భవన్‌కి వెళ్లి ప్రజా పాలనలో యూటర్న్ ,నాకు కాన్వాయ్ అవసరం లేదు నేను మీలో ఒకడినే అన్న ముఖ్యమంత్రి మాటకు యూటర్న్, ముచర్లలో 14 వేల ఎకరాల ఫార్మసిటీ ఫ్యూచర్ సిటీ విషయంలో యూటర్న్, లగచర్ల ఫార్మసిటీ విషయంలో అది ఫార్మ కాదని ఇండస్ట్రియల్ కారిడర్ అని యూటర్న్, అదానీకి రూ.100 కోట్లు రిటర్న్ ఇచ్చేయడంలో యూటర్న్, 6 గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. 13 హామీల విషయంలో యూటర్న్, హైడ్రా ఏర్పరిచి పేదవారి ఇండ్లను కూలగొట్టి అన్న తిరుపతి రెడ్డి ఇంటి విష యానికి వచ్చేసరికి యూటర్న్, రేషన్ కార్డుల విషయంలో యూటర్న్, రెండు లక్షల జాబుల ముందుకు తీసుకొచ్చి యూటర్న్, పెన్షన్స్ విషయంలో యూటర్న్, మహిళలకి నెలకి రూ.2500 ల విషయం మర్చిపోయినట్లు విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్ళ సాక్షిగా మోసం, ఇలా ప్రతి విషయంలో తెలంగాణ ప్రతిష్ట దిగజర్చే విధంగా తెలంగాణ ప్రజలు ఆర్థికంగా కోలుకోలేని విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు చేసుకోవడం రాక్షస పాలనని తలపిస్తుంది అన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలను అరెస్టు చేస్తా ఆలోచన మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ అండగా ఉంటుంది

- సంక్షేమ పథకాలను ప్రజల దరికి తీసుకపోతాం
- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తీసుకపోతామని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా ఎంపికైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేర్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అండగా ఉండి ముందుకు తీసుకుపోతామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం దేశంలో మంచి గుర్తింపు తెచ్చిందన్నారు. విద్యుత్తు, గ్యాస్ ప్రజలకు అందిస్తున్నారన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహకారాన్ని తీసుకుంటున్నామని ఆమె అన్నారు. గజ్వేల్ అభివృద్ధిపై సీఎం, నర్సారెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు తనను ఉపాధ్యక్షురాలుగా ఎంపిక చేయడం గర్వకారణం అని పేర్కొన్నారు. తనకు ఆన్లైన్ ద్వారా ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో యూత్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు మంచి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు దక్కుతాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ శాసనసభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వెలుగు సమైఖ్య ముందు పాడి రైతుల ధర్నా

నవతెలంగాణ-ములుగు



గురువారం మండల కేంద్రమైన ములుగు వెలుగు సమైఖ్య ముందు పాడి రైతులు గుండా సురేందర్ రెడ్డి, గుండ్రెడి పల్లికి చెందిన మహిపాల్ రెడ్డి, మల్యాపూర్‌కి చెందిన స్వామి, పాతూర్‌కి చెందిన కరుణాకర్, వర్గల్ పరుశురాం, నరసింహ రెడ్డి పాడి రైతులు ధర్నా చేపట్టారు. పాల బిల్లులపై ఆధారపడి బ్రతికే మాకు కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు. కూలీనాలీ చేసి పశువులను సాకితే కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు దేవుడెరుగు సంక్షోభంగా దిశగా మారమన్నారు. పాడి పరిశ్రమపై ఆధారపడిన మాకు పూట గడవడం కష్టంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రెండు నెలలుగా పాడి రైతులకు చెల్లించాల్సిన పాల బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొంటూ ములుగు సమైఖ్య పాల శీతలీకరణ కేంద్రం ముందు పాడిరైతులు ధర్నాకు దిగారు. కాగా ములుగు మండల సమైఖ్య శీతలీకరణ కేంద్రానికి ములుగు, మర్కుక్, వర్గల్, తూప్రాన్ మండలాల్లోని 26 గ్రామాలకు చెందిన 452మంది పాడి రైతులు పాలను విక్రయిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు సుమారుగా రూ.74లక్షల పాల బిల్లు పెండింగ్ లో ఉన్నట్లుగా తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి పెండింగ్ బిల్లులు విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని రైతుల్ను ప్రభుత్వాన్ని కోరారు.

యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా చెట్కూరి

- గ్రామ స్థాయి కార్యకర్త నుంచి జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా
- కాంగ్రెస్ అంటే ఎనలేని అభిమానం
- కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండే నాయకుడు





నవతెలంగాణ-మద్దూరు

జనగామ జిల్లా నియోజకవర్గానికి మారుమూల ప్రాంతమైన దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, గ్రామానికి చెందిన చెట్కూరి కమలాకర్ యాదవ్, గ్రామస్థాయి కాంగ్రెస్ కార్యకర్త నుంచి యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లోని పలు గ్రామాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన అంచేలంచలుగా ఎదుగుతూ ఆ స్థాయికి ఎదిగారు. 2011లో రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని రైలు రోకో రోడ్డు దిగ్బంధం రెండు కేసులైనా కూడా ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేశారు. జాలపల్లి గ్రామంలో 2013లో సర్పంచ్‌గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన మొక్కవోని దీక్షతో పనిచేసుకుంటూ.2019 లో జాలపల్లి, అర్జున పట్ల, కమలాయపల్లి, గ్రామాల ఎంపీటీసీగా అతని సతీమణి కళ్యాణిని 1042 ఓట్ల మెజార్టీతో గెలిపించుకున్నారు. అదే క్రమంలో 2016 నుంచి యూత్ కాంగ్రెస్ ఉమ్మడి మద్దూరు, దూల్మిట్ట, మండలాలకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనను ఎండగడుతూ నిరంతరం పోరాటం చేశారు. గత నాలుగు ఏండ్ల నుంచి జరుగుతున్న చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనలో జేఏసీలో పాల్గొన్నారు. జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమితులై నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మద్దూరు మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మెన్ బనక శివరాజ్ యాదవ్, ల ఆశీర్వాదంతో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సహకారంతో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్ష పదవిని దక్కించుకున్నారు. మరిన్ని ఉన్నత పదవులు కమలాకర్ యాదవ్, అవరోదించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ యూడెం కృష్ణారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ యూడెం కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు బస్సు ప్రయాణం మినహా ఇతర హామీల ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. కేవలం ప్రతిపక్షాలపై విమర్శలు చేయటం తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. కొత్తగా పెళ్లి చేసుకున్న వారికి తులం బంగారం, రూ.లక్ష నగదు జాడలేదన్నారు. మహిళలకు భరోసా కింద రూ.2500, రూ 4000 వేల వరకు పింఛన్, రుణమాఫీ చేయలేదన్నారు. కౌలు రైతులను, వ్యవసాయ కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయిందన్నారు. కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని దేశంలోనే గుర్తింపు తెచ్చినట్లు చెప్పారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 06 డిసెంబర్ 2024 | www.navatelangana.com

సీసీ,డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపించింది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

కొద్దిరోజుల కిందట నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ విమర్శించారు. ఇటీవలే నిర్మించిన సీసీ రోడ్లు కంకర తేలి ఉండడం కాంట్రాక్టరు,అధికారుల అవినీతికి అద్దం పడుతోందని ఆరోపించారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15 ,18 వార్డుల్లో సీపీఐ(ఎం) నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. నూతనంగా వేసిన సీసీ రోడ్లు, మురికి కాలువలను పరిశీలించి మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రూ.లక్షల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఇసుక బదులు డస్ట్ పొడిని వాడుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న ప్రతి పనిలో అవినీతి పెచ్చుమీరిందని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులు, కాంట్రాక్టర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఐ(ఎం) దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు రాజు, మల్లేశం, లక్ష్మీ నరసయ్య, పర్శరాములు, మహేష్, రమేష్ ఉన్నారు.

తాళం వేసిన ఇంట్లో దొంగతనానికి యత్నం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్న సమయంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనానికి యత్నం చేశాడు. నంగునూరు ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట నివాసం ఉంటున్న ఇంటి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన విషయాన్ని గమనించిన వ్యక్తి దొంగ తనానికి యత్నించాడు. కుటుంబ యజమాని వానరాశి ప్రేమలత తెలిపిన వివరాల మేరకు తన కుమారుడిని పాఠశాల నుంచి తీసుకురావడానికి వెళ్లేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఆ వ్యక్తి తాళాన్ని తీసి ఇంట్లో చొరబడి, దొంగతనానికి యత్నిస్తున్న క్రమంలో అదే సమయానికి ఇంటి యజమాని రావడంతో దుండగుడిని పట్టుకొని దేహశుద్ధి చేసి, రాజగోపాల్ పేట పోలీసులకు సమాచారం అందించగా పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని దుండగుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సాంకేతిక శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాద పూర్వ కంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపామని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం మంత్రి జన్మదిన సందర్భంగా సంగారెడ్డిలోని తన స్వగృహంలో మంత్రిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గందారి లత నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అక్కం స్వామి, దుబ్బాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, విజయపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-నంగునూరు

సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అందరినీ చైతన్య పరచడమే ప్రధాన లక్ష్యమని రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ తెలిపారు. గురువారం నంగునూరు మండలం పాలమాకుల లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ వర్గీస్, కరస్పాండెంట్ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డుపై పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్ సూచించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహ చౌరస్తా వద్ద 'సాంస్కృతిక సారథి టీం' లీడర్ జాగోరే రవి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 6 గ్యారంటీలను పాటల ద్వారా వివరించారు. ఈ కళా ప్రదర్శనలో కళాకారులు రవీందర్, క్రాంతి కుమార్, ఎల్లయ్య, భార్గవి, తిరుమలయ్య, శ్యాంసుందర్, కనకయ్య ప్రకాష్, హరిప్రసాద్, పాల్గొన్నారు.


పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో చోటుచేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఏర్పుల నర్సింలు (41) వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. గత కొద్ది కాలంగా నర్సింలు మద్యానికి బానిసై కూలి పనికి వెళ్లకుండా గ్రామంలోని ఖాళీగా తిరుగుతున్నాడు. అసలే పేదరికం కావడంతో కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారడంతో తరచూ భార్య, కుటుంబ సభ్యులతో గొడవపడుతుండేవాడు. బుధవారం నర్సింలు భార్య భాగ్యలక్ష్మి ఉదయం 10:00 గంటలకు గ్రామంలో కూలీ పనులకు వెళ్ళింది. ఎవరు లేని సమయంలో నర్సింలు పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు కూలీ పనుల వద్ద వాంతులు చేసుకుంటున్నాడని భాగ్యలక్ష్మికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన చికిత్స నిమిత్తం 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రి సికింద్రాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నర్సింలు బుధవారం రాత్రి మృతి చెందాడు. కాగా మృతుడు నర్సింలుకు భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు కుమారులు కార్తీక్, పవన్ కుమార్, కూతురు వైష్ణవి ఉన్నారు. మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు తాగడం వల్ల నర్సింలు మృతి చెందాడని మృతుడి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఏఎస్ఐ అమృత్ తెలిపారు.


అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నూతన కార్య వర్గం ఎన్నిక



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించామని రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సాయంత్రం మల్లన్న సాగర్ కార్యాలయం బండి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా నాగరాజు, కార్యదర్శిగా మల్లోజి, సహాధ్యక్షునిగా అరుణ్ ఉపాధ్యక్షులుగా భరత్, రోహిత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా గెజిటెడ్ అధికారుల సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి చెన్ను శ్రీనివాస్ హాజరయ్యారు.

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్యాంప్రసాద్ గౌడ్




నవతెలంగాణ-మర్కుక్

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన బైరగోని శ్యాంప్రసాద్ గౌడ్ ఎన్నిక య్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో నియమితులు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. కాంగ్రెస్‌కి పనిచేసిన కార్యకర్తను గుర్తుంచి, కాంగ్రెస్ ఒక కన్నతల్లి లాగా చూసుకొని సమాజంలో ఎదుగుదల కొరకు ప్రతినిత్యం కృషి చేస్తుందని అన్నారు. తమకు అవకాశం కల్పించిన కాంగ్రెస్‌కి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు . తమ పై నమ్మకంతో సహకరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి , సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలి

-ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ట్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్, వర్గల్, జగదేవపూర్ మండలంలకు చెందిన పలువురు రైతులు గజ్వేల్లో ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనష్టపరిహారం దక్కేవరకు భూమిని కోల్పోతున్న రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం భూ బాధితులకు మార్కెట్ రేటు (రూ. కోటి వరకు) ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని అన్నారు.కానీ రైతులను నేడు ఎకరానికి రూ.7-8లక్షల వరకు ఇస్తాం, కాదంటే మీ భూములను లాక్కొని చెక్కులను మీ ఇంటికి పంపిస్తామని రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రైతులకు ప్రతి ఎకరానికి రూ.50 లక్షలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారికి ఆర్అండఆర్ ప్యాకేజ్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దానితోపాటు 250 గజాల భూమిని ప్లాటును ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖజా విరాసత్ అలి శ్రీనివాస్, ఇటిక్యాల గ్రామ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, రైతులు, తదితరులున్నారు.

ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా

నవతెలంగాణ-కొండపాక

ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ అన్నారు. గురువారం కొండపాకలో అరెస్టులకు నిరసన వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా, కాంగ్రెస్‌కి చెందిన వ్యక్తి మాజీ మంత్రి హరీశ్‌రావు పై ఫిర్యాదు చేస్తే కేసులను బనాయిస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ఉందన్న విషయాన్ని పాలకులు గ్రహిస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేపాక యాదగిరి, తిప్పారం హరీశ్‌కుమార్, చెన్న రమేష్, ఎర్రబోయిన మల్లేశం పాల్గొన్నారు.

నైపుణ్యంతో ఉద్యోగం సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి ఒక్క విద్యార్థి తమ నైపుణ్యంతో అభివృద్ధి కార్యక్రమంలో ఉద్యోగం సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం కోరకు ముఖాముఖి సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో హుస్నాబాద్ పట్టణంలోని యువతకు ఐటి ఉద్యోగాలు అందించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ టీ హబ్‌లో గల సైన్ హబ్‌లో ఉద్యోగాలు కల్పించనున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అందించి వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సైన్ హబ్ శిక్షకులు వంశీ, ధీరజ్ 6 నెలల పాటు 150 మంది విద్యార్థులకు ఈ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా వివిధ విభాగాల్లో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో కమ్యూనికేషన్, టెక్నికల్, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందిస్తామని తెలిపారు. జిల్లాలో యువతకు ఐటి ఉద్యోగాలు కల్పించేందుకు టీ-హబ్ బృందంలో గల చాలా కంపెనీలను అన్వేషణ చేసి ఈ సైన్ హబ్ వారిని ఎంపిక చేశామన్నారు. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే ఈ సైన్ హబ్ వారితో జిల్లా మొత్తం ఈ కార్యక్రమాలు జరపడానికి నిశ్చయించు కున్నామన్నారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా, ప్రభుత్వం ఒక విద్యార్థికి రూ.50 వేలు ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సంపాదించాలని తెలిపారు. ఈ శిక్షణ ఆఫ్ లైన్, ఆన్లైన్ మెథడ్‌లో అందిస్తారన్నారు. ఆరు నెలలు శ్రద్ధతో నేర్చుకుంటే ఉద్యోగం మీదేనని, నైపుణ్యం సంపాదించాలంటే గట్టి పట్టుదల కావాలన్నారు. నైపుణ్యం నేర్చుకుంటే వీరు అందించే ఉద్యోగమే కాదు భవిష్యత్తులో సైతం ఉపయోగపడుతుందన్నారు. వందకు వందశాతం ప్రతి ఒక్కరు ఉద్యోగం సాధించాలి. అనంతరం ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో గల మౌలిక వసతుల గురించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రాధాన్యత ప్రకారం ఒక్కొక్కటిగా అన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్డిఓ రామ్మూర్తి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బిక్షపతి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -నంగునూరు

మధ్యాహ్న భోజనం అందించే సందర్భంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాన్న భోజన నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న విద్యార్థులకు అస్వస్థత గురైన విషయాలను దృష్టిలో పెట్టుకొని నిర్వహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటిస్తూ వంటలు చేయాలని సూచించారు. కుళ్ళిన కూరగాయలు కాకుండా తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వాడాలని, వారంలో మూడు సార్లు గుడ్డును అందించాలని, రెండు రోజులు ఆకు కూరలు వండాలని తెలియజేశారు. నాణ్యమైన నిత్యావసర సరుకులు ఉపయోగించలని మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. వంట పాత్రలను శుభ్రంగా కడిగి వాడాలన్నారు. బియ్యాన్ని జల్లెడ పట్టి తుట్టెలు లేకుండా చూడాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా చూడాలని, విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించి వడ్డన చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఈ సారి కూడా పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి గ్రేడు పొందాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి.రవీంద్ర రెడ్డి, ఎంఆర్సీ సిబ్బంది, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మాజీ మంత్రిని పరామర్శించిన వంటేరు



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం పక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించడం సిగ్గుచేయడన్నారు. అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ అరెస్టులకు హరీశ్‌రావు భయపడరని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తాటాకు చప్పులకు భయపడరని, కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఏం తప్పు చేశారని, ఎందుకు అరెస్టు చేస్తున్నారో తెలుసుకునేందుకు వెళ్లిన హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కు సిగ్గుమాలిన, పిరికిపందలు చేసే చర్య అని వంటేరు దుయ్యబట్టారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని విమర్శించారు. ఇచ్చిన అమలుకాని ఆరు గ్యారెంటీ లపై ఎప్పటికప్పుడు అడుగడుగున నిలదీస్తా ఉంటే రేవంత్ రెడ్డికి మింగుడు పడకుండా అరెస్టులు చేయిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి గ్రామంలో ప్రతి యువకుడు, మహిళలు, వృద్ధులు, రైతులు గ్రామాలలో తిడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో విసుగు చెంది దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొంగరి దయాకర్




నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో రాయపోల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు కొంగరి దయాకర్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో రేసులో ముగ్గురు పోటీ పడగా ఎట్టకేలకు దయాకర్ అందరి సహకారంతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల యూత్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతా నికి,పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇంటింటికి చేరవేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తల కు ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకుంటామని భరోసా కల్పిం చారు. గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ కమిటీలు వేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు పార్టీ బలోపేతం చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై నిఘా పెట్టాలి

- అనుమానస్పద ప్రాంతాల్లో నార్కటిక్స్ డాగ్స్‌తో తనిఖీ
- హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

తల్లిదండ్రులు తమ పిల్లలను గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా ప్రవర్తనపై నిఘా పెట్టాలని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో అనుమానస్పద ప్రాంతాల్లో నార్కటిక్స్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలో కేబీ కాలనీ, ఇతర అనుమానాస్పద ప్రదేశాల్లో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నారా అని తనికి చేసినట్లు సీఐ తెలిపారు. అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపుల్లో కానీ ఇతర షాపుల్లో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి రహిత జిల్లా చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

యువత వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని నియోజక వర్గ స్పోర్ట్స్ కమిటీ ఇన్చార్జ్ వెన్న రాజు అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని నాగారం గ్రామంలో ఓపెన్ జిమ్‌కు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఓపెన్ జిమ్ ల కోసం మొదటి విడతగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ తో 47 గ్రామాలకు మంజూరు చేశారన్నారు. 30 గ్రామాల్లో ఫైనల్ స్టేజికు వచ్చాయని మిగతా 17 గ్రామాలలో ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మెన్, స్పోర్ట్స్ కమిటీ అధ్యక్షులు కేడం లింగమూర్తి పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. నాగారంలో వర్క్ కమిటీ బాధ్యతలు సంఘ కుమార్ పనులు చేపడతారన్నారు. పనులను పూర్తి చేసి గ్రామ ప్రజలకు యువకులకు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఓపెన్ జిమ్ అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సంఘ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతుగంటి బాలయ్య, ఇజ్జగిరి కిష్టయ్య, పోలోజు చంద్రయ్య, ఫైడాకుల కనకయ్య, ఇజగిరి జోగయ్య, గడ్డి శ్రీనివాస్, భాష వేణి సదానందం, గడ్డి ఐలయ్య, మల్లేశం, ఫైడాకుల రమేష్, పంది రమేష్, సారయ్య, సంఘ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవాలు కాదు.. హామీలు అమలు చేయాలి



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన పాములపర్తిలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు, వేడుకలు చేసుకోవడం- కాదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసి అప్పుడు విజయోత్సవ వేడుకలు చేసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నవి వైద్య ఆరోగ్య ఉత్సవాలు కాదని, అనారోగ్య ఉత్సవాలని ఎద్దేవా చేశారు. పల్లెల్లో, పట్టణాల్లో నిధులు లేక పారిశుధ్యం పడకేసిందని, గ్రామాల్లో పారిశుద్ధ్యం, బ్లీచింగ్ లేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మందుల కొరత ఏర్పడి ప్రజలకు వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 ప్రకటనలు చేసుకోవడం సిగ్గు చేటని, మహిళలకు రూ.2500 భృతి ఇవ్వనందుకా, సంపూర్ణ రుణమాఫీ చేయనందుకా, ఆటో కార్మికులకు రూ.12వేలు జీవనభృతి ఇవ్వకుండా మొండి చేయి చూపినందుకా.. ఎందులో రాష్ట్రం రైసింగ్ నెంబర్ వన్ అయిందని ప్రశ్నించారు. ప్రజల పై అనేక రకాలుగా భారం మోపుతే మాత్రం రాబోయే రోజుల్లో ప్రజలు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి



నవతెలంగాణ-నంగునూరు

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి గీత సూచించారు. గురువారం సాయిల్ హెల్త్ డే (ప్రపంచ నేల ఆరోగ్యం) పురస్కరించుకుని నంగునూరు మండలం వెంకటాపూర్ రైతు వేదికలో రైతులతో మండల వ్యవసాయ శాఖ అధికారులు కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. భూమి సారం బాగుండడానికి పశువుల ఎరువులు, వర్మి కంపోస్ట్, తప్పనిసరిగా వాడాలని తెలియ జేశారు. అనంతరం మట్టి నమూనా సేకరణ క్షేత్రస్థాయిలో వెళ్లి చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రేమ్ సాగర్, సాయి వర్మ, పవన్, చైతన్య, ప్రవళిక, రేఖ, రమ్యశ్రీ , కవిత రైతులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదు

వ్యవసాయ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి తప్పుడు నివేదిక ఇవ్వడంతో అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదని వ్యవసాయ అధికారి గీత ను రైతులు ప్రశ్నించారు. ఉద్యోగస్తుల కుటుంబాలకు రుణమాఫీ చేయడమేంటని రైతులు నిలదీశారు. అసలైన రైతులకు రుణమాఫీ కాలేదంటూ రైతులు నిరసనకు దిగి, ఏఓ గీతకు వినతి పత్రం సమర్పించారు. వెంకటాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సమావేశాన్ని మధ్యలోనే బై కట్ రైతులు వెళ్ళిపోయారు.

తలదించుకొని చదివి తలెత్తుకునేలా జీవించాలి

- దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్



నవతెలంగాణ- దౌల్తాబాద్

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే తలదించుకొని చదివి తలెత్తుకునేలా జీవితంలో స్థిరపడాలని పుస్తకాలే మంచి స్నేహితులు వాటిని ఉపయోగించుకుంటే బాగుపడతారని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. గురువారం తిరుమలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళల రక్షణ, చట్టాలు, షీ టీమ్ విధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, అక్రమ మానవ రవాణా, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నూతన చట్టాలు, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళలను పిల్లలను ఎవరైనా అవహేళన చేసిన ఇబ్బందిపెట్టిన మౌనం వీడి డయల్ 100 కు లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667343 కాల్ చేసి తెలుపాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యం రెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం ఎస్సై శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ, మైనార్టీ విద్యార్థులపై చిన్న చూపు

- బీఆర్ఎస్వీ గురుకుల బాట






నవతెలంగాణ-చేర్యాల

బీసీ, మైనార్టీ విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అన్నారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ను సందర్శించి విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతులు ప్రారంభమై ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు కాస్మోటిక్ చార్జీలు, షూ, డ్రెస్సులు, బెడ్ షీట్లు రాలేదని, మెనూ ప్రకారం పాటించవలసిన ఉదయం పూట ఇడ్లీ చాలీచాలనట్లుగా, మధ్యాహ్నం అన్నం సరిగా లేదని, నీళ్ల చారు అందిస్తున్నారని మండిపడ్డారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఫ్యాన్లు, బాత్రూం డోర్స్ సరిగా లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా ఏడాది కావస్తున్న ఇంతవరకు విద్యార్థులకు ఏమీ అందించలేదన్నారు. పేద విద్యార్థులు గురుకులాల్లో చదువుకుందామని వెళితే భయాందోళనకు గురికావాల్సి వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో విద్యార్థుల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో చదువుతున్న పేద విద్యార్థిలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగోలు చంటి, శివగారి అంజయ్య, కోతి దాసు, ఏర్పుల మహేష్, రాజేష్, యాట భిక్షపతి, శ్రీశైలం, సాగర్, కిషోర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర బీఆర్ఎస్వీ ఇచ్చిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్ పాఠశాల, హాస్టల్‌లను గురువారం బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జంగిటి కమలాకర్, జింకల పర్వతాలు యాదవ్‌ల ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు ఫ్యాన్లు, గీజర్ సమస్యలతో పాటు పాఠశాలలోని మురుగు నీరు సమస్య ఉన్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు డైనింగ్ హాల్, వంట గది, లేకపోవడం వంటి సమస్యలని గుర్తించడంతో పాటు పాఠశాలలో విద్యార్థులకు ఒకరకమైన వంటలు ఉపాధ్యాయులకు ఒకరకమైన వంటలు చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



నవతెలంగాణ-దుబ్బాక

రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని దుబ్బాక డివిజన్ ఉద్యాన శాఖ అధికారి డీ.రమేష్ అన్నారు.వరి పంటకు ప్రత్యామ్నా యంగా ఆయిల్ పామ్ పంటలు వేసుకోవాలని సూచించారు. గురువారం దుబ్బాక మండల పరిధిలోని గంభీర్‌పూర్‌లో, మున్సిపల్ పరిధిలోని ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతు అద్దిమి మురళి పొలాలని ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. అలాగే పండ్లతోటల పెంపకం వంటి వాటిపై రైతులు ఆసక్తి చూపాలని కోరారు.

జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా గణేష్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామ యువనేత డప్పు గణేష్ కాంగ్రెస్‌లో నిరంతరం పనిచేస్తున్న సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఆయనను నియమించినట్లు తెలిపారు. గురువారం ఒక ప్రకటనలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో ఆన్లైన్ ద్వారా ఓటింగ్ వేసినట్లు తెలిపారు. కాంగ్రెస్‌కి పనిచేసిన కార్యకర్తను గుర్తుంచి, కాంగ్రెస్ ఒక కన్నతల్లి లాగా చూసుకొని సమాజంలో ఎదుగుదల కొరకు ప్రతినిత్యం కృషి చేస్తుందని అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి ఎల్లవేళలా పార్టీ కొరకు పని చేస్తూ మంచి గుర్తింపు తెస్తానని పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో తనకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా

నవతెలంగాణ- తొగుట

నవభారత నిర్మాతగా
న్యాయశాఖా నిపుణులుగా
భారతజాతికి రత్నమై
బడుగు వర్గాలకు దైవమయి
అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని
ఆక్షేపించిన ధీశాలియై
అంట రానితనాన్ని పారద్రోలాలని
ఆమూలాగ్రము పెకలించాలని
కొనగోటితో మీటిన కొదమ సింహము
భీమ్ రావ్ అంబేద్కర్... !
మనుధర్మాన్నెదిరించిన
మహోన్నత మూర్తి....!
పరిస్థితుల నెదిరించి నిలబడే
సామాన్యుడుగా పుట్టిన
అసామాన్య శక్తి అతడు
భావితరాల వారికి బంగారు
బాటలువేసిన భారతరత్నం
అంటరాని తనము లేనపుడే
అభివృద్ధి సాధ్యమనే నగ్నసత్యాన్ని
చాటి చెప్పిన సామాజిక స్ఫూర్తి!
భారత రాజ్యాంగ విజయసారథి
మీ అడుగు జాడలలో
అనుసరించినవాడే అగ్రజన్ముడు,
అనుసరించని వాడే అస్పృశ్యుడు
జయహో భారత నిర్మాత
జయ జయహో భాగ్యవిధాత ....!

బండకాడి అంజయ్య గౌడ్

మృత్తిక (నేల) దినోత్సవం గురించి అవగాహన


కొండపాక


తొగుట


గజ్వేల్


ములుగు


బెజ్జంకి


రాయపోల్

నవతెలంగాణ-కొండపాక

ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా కుక్కునూరుపల్లి మండలంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి గోవిందా రాజు తెలిపారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవం జరుగుతుందని, నేడు పెరుగుతున్న రసాయన ఎరువుల వినియోగంతో విషపూరీతంగా మారుతన్న భూమి, నీరు భూగర్భ జలాలు కలుషితం ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణం లో నాణ్యమైన ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకుని నేల యొక్క సహజ లక్షణాలను కాపాడటానికి తగిన కృషి చేయాలన్నారు. నేల యొక్క స్వభావాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గురించి తెలియజేశారు. నేల అనేది ప్రకృతి నుంచి మానవాళికి అందిన ఒక గొప్ప సహజ సంపదని, సృష్టిలోని ప్రతి జీవి మూలానికి ఏదో ఒక రకంగా ఈ అడుగు లోతున్న నేల ఆధారమవుతుందని, మానవులతో పాటు ఎన్నో రకాలైనటు వంటి జంతువులు పశు పక్షాదులకు కావలసిన మొక్కలకు నుండి భూమి ఆహార కొరత తగ్గిస్తుందన్నారు. కానీ పెరిగిన రసాయన ఎరువుల వినియోగం వల్ల గత 60 ఏండ్లుగా నేల తన సహజ స్వభావాన్ని కోల్పోతూ క్రమంగా తన సత్తువను, జీవాన్ని కోల్పోతూ వస్తుంది. దీనివల్ల జీవ వైవిధ్యం దెబ్బతిన్నడంతో పాటు భూములు నిస్సరంగా మారుతుం దన్నారు. రైతులకు భూసారం, ఎరువుల వాడకం, పంట మార్పిడిల గురించి సవివరంగా సూచనలు చేస్తూ వివరిం చారు. భూసార పరీక్ష కేంద్ర వ్యవసా యా అదికారి అనిల్ కుమార్, కుకునూర్పల్లి వ్యవసాయ అధికారి గోవిందరాజు, ఏఈఓ శ్రీ హరి, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -ములుగు

నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యత.సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవ శక్తిని కొనసాగించాలి. విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోంది. మండలంలోని ములుగు, తునికి బొల్లారం కొక్కొండ, రైతు వేదికల్లో ప్రపంచ మృతిక (నేల)దినోత్సవం నిర్వహించారు. ములుగు రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి టి.రాధిక భూసారం యొక్క ప్రాముఖ్యతను, దానిని ఎలా కాపాడుకోవాలో మండల రైతులకు తగు సూచనలు చేశారు. నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చాన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని అన్నారు. ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల ఏండ్లు పడుతుందన్నారు. 60 శాతం బోరుబావులు చాలా లోతు నుంచి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. నేలపై మంచి మార్పు అయినా, చెడ్డ మార్పు అయినా చాలా నెమ్మదిగా వస్తుందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన అందిరి మీదే ఉందన్నారు. తెలంగాణలో 22 రకాల నేలలు ఉన్నాయన్నారు. ఇంకా వివిధ రకాల నేలల సామర్థ్యం, పోషకాల లభ్యత, భూసారవంతం గురించి సవివిరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రగతి, వ్యవసాయ విస్తరణ అధికారి పృథ్వీ మండల రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

పొలంలో వరి కొయ్యకాలు కాల్చుట వలన భూమిలో ఉన్న మేలు క్రిములు నశించి బుసారం తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి మోహన్ రైతులకు సూచించారు. గురువారం అంతర్ జాతీయ మృత్తిక (నేల) దినోత్సవం పురస్కరించు కొని నేల సంరక్షణ పై పెద్ద మసాన్‌పల్లి రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.పంటపొలాలు పర్సిలించి వరి కొయ్యలు కల్చివేయడం వల్ల జరిగే వివరించారు. 1. జీలుగ, జనుము, పచ్చి రొట్టె పంటలు వేయలన్నారు. 2. మితంగా రసాయన ఎరువులు వాడలని అన్నారు. 3. వరి కొయ్యకాలు భూమిలో కలియ దున్నుటం వల్ల బసారం పెరుగుతుందన్నారు. 4. భూసార పరీక్షలు అనుసరించి ఎరువులు వాడటం శ్రేయస్కారం అన్నారు. 5. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల బలమైన పంటలు పండుతాయన్నారు. 6. పంట మార్పిడి చేయటం వలన మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. రైతులకు వరికొయ్యకాలు కాల్చుట వలన కలిగే నష్టాల పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున, రైతులు నారాయణ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

పంటల సాగులో వినియోగించే రసాయన ఎరువులతో భూములకు ముప్పెనని ఏఓ సంతోష్ సూచించారు. ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లోన రైతు వేదికల్లో నేల పరిరక్షణ,ఎరువుల యాజమాన్యం,మట్టిలోని మిత్ర జీవుల సంరక్షణ పద్దతులపై ఏఓ సంతోష్, ఏఈఓలు రైతులకు అవగాహన కల్పించారు. ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

-మట్టి నమునా సేకరణపై అవగాహన

మండల పరిధిలోని అయా గ్రామాల్లో సాగు భూముల్లో పోషణ పదార్థాల నిల్వాలపై మట్టి సేకరణ నమునాపై ఏఓ సంతోష్,ఏఈఓ మౌనిక రైతులకు అవగాహన కల్పించారు.

నవతెలంగాణ-గజ్వేల్

సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ అవసరమని గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్ అధికారి బాబు నాయక్ అన్నారు. గురువారం గజ్వేల్ రైతు వేదికలో ప్రపంచ రైతు నేల దినోత్సవం సందర్భంగా సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం నేల జీవశక్తిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల కలుషితం కాకుండా భవిష్యత్ తరాలకు సూస్థిరమైన సజీవ వనరుగా అందించడమే అందరు బాధ్యతని అన్నారు. విపరీతమైన రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా రసాయన ఉత్పాదకల వాడకంతో నేల స్వభావమే మారిపోతుందన్నారు. 22 రకాల నేలలు ఉన్నాయన్నారు. నల్ల, ఎర్ర, ఇసుక నేల్లలోనే అనేక రకాలు ఉన్నాయన్నారు. నీటి నిల్వ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. అక్కడక్కడ చౌడు భూములు ఉన్నాయని వాటిని కూడా సాగులో తీసుకువస్తామన్నారు. సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. భూమిలో సూక్ష్మ లోపాలు కూడా ఉన్నాయన్నారు. 60 శాతం బోరు బావులు చాలా లోతు నుండి నీళ్ళు చూడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పోరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ అధికారి నాగరాజు, ఏవో శైలజ, ఏఈఓ నలిన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

సారవంతమైన నేలల సంరక్షణ, భూసారని కాపాడితేనే రైతులు పంటల సాగు అధికంగా ఉంటుందని దిగుబడులు ఎక్కువగా వస్తాయని తోర్నాల ఏరువాక వ్యవసాయ పరిశోధన కేంద్రం ముఖ్య శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీదేవి, మృత్తికశాస్త్ర విభాగం శాస్త్రవేత్త డా.శ్రీజయ, ఏడీఏ బాబు నాయక్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం రాయపోల్, వడ్డేపల్లి, ఆరేపల్లి రైతు వేదికలతో పాటు మంతూర్ గ్రామంలో వ్యవసాయశాఖ, తోర్నాల వ్యవసాయ పరిశోధన ఏరువాక కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య ఉద్యేశం "నేలల కోసం సంరక్షణ, కొలత, మానిటర్" గురించి వివరించి ఆరోగ్యకరమైన నేలల సంరక్షణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, పంట మార్పిడి, చౌడును తగ్గించే మార్గాలు, యాసంగి సాగుకు అనువైన ఆరుతడి పంటల గురించి రైతులకు వివరించడం జరిగిందన్నారు. రైతులు అందరు మట్టి పరీక్షను తప్పకుండ చేపించుకోవాలని, వివిధ రకాల పంటల సాగు గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తోర్నాల వ్యవసాయ పరిశోధన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా.సిహెచ్.పల్లవి,డా.ఈ. ఉమారాణి, డా. బి.శ్వేత, సిద్దిపేట భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కవిత,స్వర్ణలత, రజిత, ప్రవీణ్, ఆయా గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రజాపాలన విజయోత్సవాలు


రాయపోల్


మద్దూరు


కొండపాక

నవతెలంగాణ-రాయపోల్

సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందివ్వడం జరుగుతుందన్నారు.ఐదు ఏండ్లలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఐకెపి సీసీలు కిష్టయ్య, రవీందర్, రాజేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు ఆగమ్మ రేఖ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో గురువారం ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత, మాట్లాడుతూ ప్రీస్కూల్ మెటీరియల్‌ను పిల్లల తల్లిదండ్రులకు చూపించి వాటి ద్వారా పిల్లలలో కలిగే అభివృద్ధి క్షేత్రాల గురించి వివరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ భార్గవి, అంగన్వాడీ సెంటర్ టీచర్ శ్రీమతి, ఆశా కార్యకర్తలు, పిల్లలు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ రెండో అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. మూడు ఏండ్లు నిండిన పిల్లలకు ఆటపాటతోపాటు పౌష్టికాహారం అందిస్తున్నట్టు అంగన్‌వాడీ టీచర్లు వివరించారు. ప్రతి ఒక్క తల్లులు అంగన్‌వాడీ సెంటర్ ద్వారా వచ్చే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఆర్. కనకలక్ష్మి, జి.శోభ, బి.బాల్ లక్ష్మి, పంజా కుమార్, కొమ్ము నర్సింలు, కూరటి లక్ష్మి, కరుణ, లావణ్య, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

ఉపాధి హక్కుల ఉద్యమం రాజకీయ పొరాటమే..

-డిల్లీ ధర్నాలో డీబీఎఫ్ నేతలు కొరివి వినయకుమార్, పి.శంకర్



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ గ్రామీణ ఉపాధి హమి హక్కుల పరిక్షణ కొసము జరుగుతన్న ఉద్యమం రాజకీయ పోరాటమేనని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, పి.శంకర్‌లు అన్నారు. గ్రామీణ ఉపాధి హమి పథకాన్ని ఎత్తివేతకు కేంద్రప్రభుత్వం చెస్తున్న కుట్రలను మానుకొవాలని, బడ్జెట్ పెంచాలని డిమాండ్ చెస్తు గురువారం ప్రారంభమైన ధర్నాలో వారు మాట్లాడుతూ నిధుల కేటాయింపును తగ్గిస్తున్నారనిఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో కనీసం పని డిమాండ్ చేసిన వారందరికీ చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన 100 రోజుల పనిని అందించడానికి బడ్జెట్ జిడిపిలో కనీసం 2 శాతం ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చెసినప్పటికి ప్రస్తుత బడ్జెట్ కేటాయింపు కేవలం .రూ. 86వేల కోట్లు మాత్రమేనన్నారు. ఇది సగటు ఉపాధిహమి వేతన రేటుతో 34 రోజులు పని దినాలు కల్పించెందుకు మాత్రమే సరిపొతుందన్నారు. ఉపాధి హమి వేతన వేతనాలు చట్టబద్ధమైన కనీస వ్యవసాయ వేతనాల కంటే తక్కువగా ఉన్నాయన్నారన్నారు. కనీస రోజు వారీ వేతనం కనీసం రూ.800లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు దాసరి ఎగొండ స్వామి, పులి కల్పన, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాషి సంజీవ్, చుంచు రాజేందర్, లిబిటెక్ ఇండియా ప్రతినిధి చక్రధర్ బుద్ధ తదితరులు పాల్గొన్నారు.

అతివేగం ప్రాణం తీసింది



నవతెలంగాణ -వెల్దుర్తి

అతివేగంగా బైకు నడుపుతూ గొర్రెను ఢీకొని కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచిన సంఘటన మండల పరిధి చర్లపల్లి గ్రామపంచాయతీ పరిధి చర్లపల్లి తాండ శివారులో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి శివంపేట మండలం పాము బండ గ్రామానికి చెందిన మన్నె రాజు వెల్దుర్తికి వచ్చి స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో సాయంత్రం అవుతున్న సమయంలో అతివేగంగా బైకు వెళ్లడంతో పొదల చాటు నుండి అకస్మాత్తుగా గొర్రె అడ్డు రావడంతో గొర్రెకు ఢీకొని అక్కడికక్కడ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి శ వ పంచాంగం నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు. మృతులకి భార్య నవనీత తల్లి మానెమ్మ ఉన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్ట్ దుర్మార్గం











నవతెలంగాణ-గజ్వేల్

అక్రమ అరెస్టులు, కేసులతో రేవంత్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని, నిర్భందాన్ని ప్రయోగించి ప్రశ్నించే గొంతులు నొక్కియాలని ప్రయత్నిస్తున్నదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పాలనలో అడుగడునా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ విలువల్ని మంటగలుపుతుందని అన్నారు. కేవలం ప్రతిపక్ష నాయకులను అదుపు చేసేందుకే పోలీసులు పని చేస్తున్నారని రాష్ట్రంలో శాంతి భద్రతలు గాలికొదిలేశారని అన్నారు. అయినా నిర్బంధాలు అరెస్టులు పార్టీకి కొత్త కాదని వీటన్నిటిని ఎదుర్కొనే పోరాడి తెలంగాణ సాధించామని అన్నారు.గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద అక్రమంగా కేసు నమోదు చేయడంతో సంఘీభావం ప్రకటించడానికి వెళ్లిన హరీశ్‌రావుని, మాజీ మంత్రులు ఎమ్మెల్యే లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతులను ఆపివేయాలనుకోవడం మూర్ఖత్వమని ఇప్పటికైనా ఇటువంటి చర్యలను ఆపివేసి పాలనపై దృష్టి పెట్టాలని లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

నవతెలంగాణ-తొగుట



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి లను అరెస్ట్ చేయడంపై ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుతో పాటు శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, గుంతకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మర్రి జనార్ధర్ రెడ్డి, శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, పల్లె రవికుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవి ప్రసాద్, గోసుల శ్రీనివాస్ తదితరులను అక్రమంగా అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సరి కాదన్నారు. వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైపల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీశ్‌రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని, ఎన్ని కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు. ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

నవతెలంగాణ-గజ్వేల్

సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన ఎమర్జెన్సీ పాలన గుర్తు చేస్తున్నది బీఆర్ఎస్ గజ్వేల్ నాయకులు నర్సింగరావు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి కేసుల పరిపాలన సాగిస్తున్నట్లు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విషయాలను పక్కనపెట్టి కేసుల పరంపర కొనసాగిస్తున్నారని విమర్శించారు. కక్షపూరిత విధానాన్ని అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు క్షమించే ప్రసక్తి లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఉమర్, హైమద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొచ్చి ఏడాది పూర్తయిన ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా అక్రమ అరెస్టులకు తెరలేపిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ అన్నారు. గురువారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థను అడ్డుగా పెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతే నాయకులు చూస్తూ ఊరుకోరన్నారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగుతున్నారా అని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి మాజీ మంత్రి హరీష్ రావు పై ఫిర్యాదు చేస్తే కేసులను బనాయిస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ఉందని విషయాన్ని పాలకులు గ్రహిస్తే మంచిదని సూచించారు. సర్కార్ పనితీరును ఎండగడితే పోలీసులతో బెదిరిస్తూ ఇష్టానుసారంగా అరెస్టులకు పాల్పడడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేపాక యాదగిరి ,తిప్పారం హరీష్ కుమార్ ,చెన్న రమేష్ ,ఎర్రబోయిన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

బెదిరింపులకు పాల్పడుతూ ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నం చేస్తు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పై తప్పుడు కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ రాగుల సారయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, సోసైటి చైర్మెన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి లు మండిపడ్డారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడీ కౌశిక్ రెడ్డి తన ఫోన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందని కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ కు వెళ్లగా అతనిపై అక్రమ కేసులు పెట్టారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అతనిని పరామర్శించేందుకు వెళ్లగా హరీశ్ రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నంగునూరు మండల బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. కాంగ్రెస్ ప్రజా పాలనను పక్కనపెట్టి పోలీసుల రాజ్యాన్ని పాలిస్తుందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన అరెస్టు చేసిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ వరకు ఉద్యమాన్ని ఆపమని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, వేణు , భాస్కర్ రెడ్డి, మహేందర్ గౌడ్, ఎండీ.అజీజ్, సిద్దు, వెంకట్ రెడ్డి, బాల పోచయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజాస్వామ్య బద్దంగా ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుళ్ల మోహన్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయడాన్ని గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ యువజన విభాగం అధ్వర్యంలో మోహన్ ఖండించారు. సమావేశంలో మోహన్ మాట్లాడారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావును రాజకీయంగా ఎదుర్కొలేకా సీఎం రేవంత్ రెడ్డి కక్ష్యపూరిత రాజకీయాలను తెరలేపారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వంపై హరీశ్ రావు ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తుంటే ప్రజాధారణ కోల్పోయి అక్రమ కేసులతో భయ భ్రాంతులకు గురి చేస్తోందని అసహనం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ యువజన విభాగం పక్షాన మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు బొర్ర సురేశ్ కుమార్,రావుల రాజు, కొరివి తిరుపతి, చాతవేణి మహేశ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు ను అడ్డుకోబోయిన మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అరెస్టుకు నిరసన గా మండల కేంద్ర పరిధి లోని జాతీయ రహదారి 44పై బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల అరెస్టుకు నిరసనగా ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీల తో రాస్తా రోకో చేసి, సిఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీని తగలబెట్టే ప్రయత్నం చేసారు. రోడ్డుపై బైఠాయించడం తో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ సిబ్బందితో వచ్చి నిరసన తెలుపుతున్న నాయకులను అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ సందర్భంగా నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట, వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నాయకులు అక్కడి నుంచి పక్కకు జరిగారు. మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, తాజా మాజా ఎంపీపీ సబితా రవీందర్, పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్, పీఏసీస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బిక్య నాయక్, మాజీ వార్డు సభ్యుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు. రాస్తారోకో నిర్వహించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

-డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-రాయపోల్

భారత రాజ్యాంగం యొక్క విలువను ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత పౌరులందరి పై ఉందని డీబీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుంచి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో హక్కులు, రాజ్యాంగంపై అవగాహన పెంపొందిస్తూ 60 రోజులపాటుగా యాత్ర కొనసాగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యాసంస్థల్లో భారత రాజ్యాంగ పై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. భారతీయులందరూ భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని దళిత బహుజన ఫ్రంట్ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు కనుక స్వామి, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, దళిత బహుజన సంఘాల నాయకులు లింగం,ఇంద్రకరణ్, రవి, యాదగిరి, నందు, రాములు పాల్గొన్నారు.

హిందువులపై దాడులు అమానుషం



నవతెలంగాణ-గజ్వేల్

హిందువులపై జరుగుతున్న దాడులు అమానుషం అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం అద్దాల మందిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడ ుతూ దేశంలో ఉన్న హిందువులందరు సంఘటితం కావాలన్నారు. బంగ్లాదేశ్‌లో ఉన్న హిందులపై దాడులు సరికాదన్నారు. హిందు వులు ఐక్యంగా ఉండి సనాతన ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకోవాలన్నారు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. ప్రపంచ దేశాలు సైతం హిందూ ధర్మాన్ని గౌరవిస్తు న్నాయన్నారు.

ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్

- **బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్**



నవతెలంగాణ-గజ్వేల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిగా ప్రజావ్యతిరేక పాలనగా సాగిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది వైఫల్యాలపై బీజేపీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాలేదు అన్నారు. ఆరు గ్యారంటీలు ప్రజలకు అందడం లేదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీ ఇంకా పూర్తి కాలేదు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాడ ఇప్పటివరకు లేదని కేవలం కమిటీలతో కాలం గడుపు తున్నది ఆయన విమర్శించారు. పేదలకు ఇంటి స్థలం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతున్నది విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటరమణారెడ్డి, నందా గౌడ్, జస్వంత్ రెడ్డి, సింగం సత్తయ్య, మనోహర్ యాదవ్, ఎల్లు రామ్ రెడ్డి, రాములు, అశోక్ గౌడ్, సురేష్, ఉప్పల మధు, జనార్ధన్, మహేష్, అరవిందు, మహేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచం మృత్తిక దినోత్సవం



నవతెలంగాణ-ఝరాసంగం : భూమిని సజీవ వనరుగా కాపాడడం మనందరి బాధ్యతని మండల వ్యవసాయధికారి వెంకటేష్ అన్నారు. మండల పరిధిలోని సిద్దాపూర్ రైతు వేదికలో గురువారం ప్రపంచ మృత్తిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేల యొక్క భూసారాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి అని రైతులకి సూచించారు. నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యతని,నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం నేల జీవ శక్తిని కొనసాగించాలన్నారు. విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోందని పేర్కొన్నారు. నీటి నిలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మండలంలో నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట (జీలుగ, జానుము, పిల్లి పెసర) ఎరువులు వాడాలన్నారు. నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉన్నాయన్నారు. వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుందన్నారు. సారవంతమైన కర్బనా పదార్థాలు కొట్టుకపోకుండా ఉంటుందన్నారు. నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చాన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని అన్నారు. ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సం.లు పడుతుందన్నారు. 60 శాతం బోరుబావులు చాలా లోతునుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన అందిరి మీదే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సుకుమార్, పంచాయతీ కార్యదర్శి వీరన్న, రైతులు రాంరెడ్డి, భద్రారెడ్డి, మల్లారెడ్డి, నవీన్ పటేల్, సుభాష్ రెడ్డి, సంగమేష్, పాపన్న, బాబూమియ తదితులున్నారు..